# HANNA KRUPA ®

## Christian Devotional Monthly Magazine

సంపుటి : 13 సంచిక : 8/2012

క్రమ సంఖ్య : 152

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆంధ్రూస్ దావల, గుంటూరు | 4 |
| సువార్తికుడిగా జాన్‌డేవిడ్ | అరుణ్‌కుమార్ కె. మహంతి, సి.హెచ్.పేట | 7 |
| సంఘవధువు | శ్రీమతి బొప్పూరి విజయం,బేస్తవారిపేట | 9 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 10 |
| గిద్యోనీయులు-2 | హన్నాకృప డెస్క్ | 12 |
| లియో టాల్‌స్టాయ్ | హన్నాకృప డెస్క్ | 13 |
| ఫిబ్రవరి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| మతమార్పిడి వాస్తవమా? | గుండాబత్తిని, విశాఖ | 20 |
| సత్యాన్వేషణ-సాక్ష్యము | కీ.శే.డా॥యం.యస్.శాంతవర్ధన్ | 22 |
| యేసుప్రభువు మా ఇంటికొచ్చారు గుండాబత్తిని | | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |


**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506

**సంవత్సర కానుక : రూ. 200/**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

సెల్ : 9866 716 506

Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannahkrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.

Rtd.H.M.,Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India, Kurnool

**Office Incharge : K. Vani Jessi**

# జీవనమంతయు...



భూమిమీద మీ కొరకు ధనము కూర్చుకొనవద్దు అని ప్రభువు అన్నాడు. ప్రస్తుత తెలుగు తర్జుమాలో భూమిమీద మీకోసం ఆస్తి కూడబెట్టుకోకండి అని ఉన్నది.

మనం తినగా, వాడుకొనిన తరువాత ఇంకా మిగిలినది – మన ఆధీనంలో ఉన్నదంతా మన ఆస్థి. ఇది ఇప్పుడు మన అవసరాలు తీర్చేది మనకున్నా కూడా ఇంకా డబ్బు కొరకు ఎందుకు కష్టపడుతున్నాము? రేపటి కొరకు. రేపు మనకు కీడు అనారోగ్యము మొదలైన విషయాలు ఎదుర్కోవాలంటే మన చేతిలో కొంత డబ్బు ఉంటే అది – ఆ డబ్బే మనకు ధైర్యము. ఆ ధైర్యము కొరకు మనము ఆస్థిని కూర్చుకుంటాము. మనకు కలిగివున్నది – మనము ఈ లోకంలో జనులు పడుతున్న ఇరుకులు ఇబ్బందులను చూసి మనకు అటువంటివి సంభవించకూడదని – ఒకవేళ సంభవిస్తే మనం ఎదుర్కోవడానికి మనకు తోడు నీడ – మన ఆస్థి.

అందువలన నిద్రలేచినది మొదలుకొని పడుకొనే టంతవరకు ఈ డబ్బు సంపాదనలోనే మన జీవితం. మన రేపటిని దేవుడు ఆదుకుంటాడు అనే నమ్మకం మనకు లేనప్పుడు – అంటే దేవునియందు విశ్వాసము ఉంచకుండా ధనమునందు విశ్వాసము ఉంచుతున్నాము. అప్పుడు మన ఆత్మీయజీవితము ముండ్లపొదలలో విత్తబడిన దేవుని వాక్యమువలె మారింది. మన హృదయంలో దేవుని వాక్యముతోటి సమానముగా ధనమును గూర్చిన ఆలోచనలు పెరుగుతూ ఉంటాయి. మత్తయి13:22లో జయకరమైన ఆత్మీయ జీవితం – అంటే ఆత్మ ఫలములు పంపించగల హృదయము దేవుని వాక్యము వృద్ధిచెందుతూ – ఆ ఎదుగుదలతో సమానంగా ధనముచే మోసపోయి ఆ ధనమోసము వలన అణచబడిన చెట్టు పచ్చగా కనబడుతున్నదే గాని ఆత్మీయ ఫలము ఫలించలేక ప్రభువు వలన శపింపబడి ఎండి పోతున్నది.

దేవునిమీద ఉంచవలసిన మన విశ్వాసమును ధనమువైపు త్రిప్పి అవసరతను తీర్చుకోగా మిగిలిన డబ్బును ధనసంపాదనకై వినియోగిస్తున్నాము. ఆవిధంగా మన హృదయాన్ని ప్రభువు మీదనుండి ధనము మీదకు మళ్ళిస్తున్నాము.

అందుకే పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యత అని చెప్పి – పరలోకములో మన ధనమును కూర్చుకోమన్నాడు.

పరలోకములో ధనము కూర్చుకోవడమంటే ఇక్కడ భూమిమీద ఉన్న బీదలకు పంచిఇవ్వడం అన్నమాట. మత్తయి 25:21-25లోను మరలా ధనవంతుడైన అధికారియైన యవ్వనస్తునితో నీ ఆస్థిని అమ్మి బీదలకిమ్ము అని అంటే ఇక్కడ దేవునికి ఇచ్చిన సొమ్ము పరలోకములో మనకు నివాసములు ఏర్పాటు చెయ్యడానికి దేవుడు ఉపయోగించినట్లు 1958 రెవ. పాల్కోగారి అనుభవాలు 2012 ఆగష్టు నెల హన్నాకృపలో ప్రచురించాము. అయిదు వేలమందిని నడిపించే సంఘనాయకుడైనను దేవునిచేత కొట్టివేయబడ్డాడు.

150 మిలియన్ల ఆస్థిని కలిగి ఉండి ఖరీదైన అయిదు కార్లు కలిగివుండి, ఈలోకంలో నివశించేటప్పుడు పరలోకములో దనము కూర్చుకోనందున మరణించిన తర్వాత అటువంటి వారి స్థితి ఏమిటో తెలుసుకున్నాడు.

పరలోకములో మనము నివాసము కట్టుకోవడం కోసం ఈ లోకంలో ఉన్నప్పుడు పరలోకములో దనము కూర్చుకోవడము అనే విషయం ప్రక్కన పెడితే ఈలోకంలో మనం తిన్నంత తిని అనుభవించినంత అనుభవించి మరణించిన తర్వాత ఇక్కడ మనం సంపాదించి మిగిలించిన ఆస్థి బ్రతికివున్న మన సంతానములో ఎంత చిచ్చు పెడుతుందో ఇప్పుడు మనం బ్రతికి ఉన్నాము కాబట్టి మన చుట్టూ జరిగే సంగతులు మనకు బోధిస్తాయి.

నా మరణము తర్వాత నా వారి మంచి చెడు అంతా నీవే చూడు నాయనా! అని దేవునిమీద విశ్వాసముతో యేసయ్య చెప్పిన విధముగా మన ధనమును వెచ్చిస్తే – దేవుడు నమ్మదగినవాడు మరిముఖ్యముగా ఈలోకంలో ధనమును కూర్చుకోకుండా దేవుడు చెప్పినవిధంగా వాడితే

**తరువాయి భాగం 28 వ పేజిలో**

# విలియం కేరి - మహనీయ జీవితం 22

**రచన - ఆంద్రూస్ దావల**

అన్నిటినీ మించి కేరిని గుండెకోతకు గురిచేసిన అత్యంత క్రూరమైన ఆచారం సతీసహగమనం. 1799 సంవత్సరంలో ఒక విధవరాల్ని బలవంతంగా భర్త చితిపై కూర్చోబెట్టి సతీసహగమనం పేరిట నిలువునా సజీవదహనం చేస్తుంటే కళ్ళారా చూసి నివ్వెరపోయాడు. ఆ విధవరాల్ని పట్టుకొని క్రిందకు లాగాలని కేరి చేసిన ప్రయత్నం విఫలమైంది. పెద్దలు ససేమిరా ఒప్పుకోలేదు. పైగా ఆమె ఇష్టపూర్వకంగా ఆ సహగమనానికి ఉపక్రమించినట్టు భాష్యం చెప్పారు. సతీసహగమనమనేది సర్వోన్నతదైవిక కార్యమని వాదించారు. అలా చేస్తున్న స్త్రీలందరు పతివ్రతలని, పతిలేని జీవితం వారికి నరకప్రాయమని, ఇప్పుడిలా ఆత్మాహుతి అయిపోయినా, మరుజన్మలో వారిద్దరు తిరిగి దంపతులవడానికి దోహదమయ్యేదే ఈ సహగమనమని నిర్వహించారు. దుఃఖభారంతో కేరి ఇల్లు చేరుకున్నాడు. ఎన్నో దివారాత్రులు నిద్రాహారాలు మాని, ఆలోచించాడు.

ఈ దురాచారాన్ని రూపుమాపడం సాధ్యమయ్యే సాధారణ విషయం కాదు. తనవంతుగా వేదికలెక్కి ఉపన్యసించాడు. పత్రికల్లో వ్యాసాలు వ్రాశాడు. అన్నిటికీ అహర్నిశలూ దేవుని ప్రార్థించాడు. ఈ దురాచారం మూలంగా అను నిత్యా బలిపీఠమెక్కుతున్న స్త్రీలను గురించి గణాంకాలు సేకరించాడు. బెంగాలు రాష్ట్రం వరకే, సంవత్సరానికి పదివేలమంది స్త్రీలు ఈ దురాచారానికి బలవుతున్నారు.

వేదాలు, పురాణాలు పరిశోధించి ఈ ఆచారానికి, అర్థం, ఆధారమేమైనా ఉందేమోనని వెదికాడు. ఇది కేవలం సమాజపరంగా చాందసులు సృష్టించుకున్న హింసాత్మక దురాచారంగా గ్రహించాడు. గవర్నర్ జనరల్ వెస్లీని కలుసుకొని శాసనం ద్వారా ఈ దురాచారాన్ని నిషేధించాలని విజ్ఞప్తి చేశాడు. వారిద్దరు చర్చించుకున్న మీదట తేలిన విషయం హైందవమతానికి, ఈ దురాచారానికి ఏమీ సంబంధం లేదని, వెంటనే శాసనం రూపొందించాలని గవర్నర్ జనరల్ తలపెట్టినా ప్రజలపై దీని ప్రభావమెలా ఉంటుందోనని సందేహించి, సలహా ఇవ్వమని భారతీయ న్యాయాధిపతులను కోరాడు. హిందూ మతాచారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం యుక్తం కాదని, అది ప్రజల తిరుగుబాటుకు, విప్లవానికి దారితీస్తుందని, 1805వ సంవత్సరంలో ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ప్రతిచర్యకు వెనుకాడింది. చేయగలిగిందేమీ లేక కేరి, 24 సంవత్సరాలు నిర్లిప్తంగా ఉండిపోయాడు.

1829వ సంవత్సరం డిసెంబరు 5వ తేదీన ఒక అద్భుతమే జరిగింది. కేరి ఆవేదనకు ఉపశమనం దొరికింది. ఆ దినం ఆదివారం కేరి ప్రసంగానికి సిద్ధపడుతున్నాడు. గవర్నర్ జనరల్ కార్యాలయం నుండి గుమస్తా ఒకరు కేరిని అర్జంట్‌గా కలవడానికొచ్చాడు. సతీసహగమన దురాచారాన్ని సమూలంగా నిషేదించేందుకు ఒక శాసనం ప్రభుత్వం రూపొందించింది. అది విశదంగా బెంగాలి ప్రజలు అర్థం చేసుకోగల భాషలో తర్జుమా చేయాలి. అందులో ప్రకటనతోపాటు ప్రబోధం కూడా ఉండాలి. ప్రజలకు నచ్చచెప్పే విధంగా శాసనముండాలి. అందుకు తగిన అనువాదకుడు కేరి మాత్రమేనని గవర్నర్ జనరల్ వ్యక్తిగత అభిప్రాయం. అందుకే కేరి అవసరమయ్యాడు.

కేరి వెంటనే ప్రసంగ బాధ్యత మరొకరికి అప్పగించి, తర్జుమాకు సిద్ధమయ్యాడు. ప్రసంగమయ్యాక తర్జుమా చెయ్యవచ్చు. కాని ఈలోగా విధవరాండ్రు అగ్నికాహుతవుతారామోనని కేరి భయం. ఒక్క నిముషం కూడా జాప్యం చేయకుండా తర్జుమా చేసి స్వయంగా ఉరుకులు పరుగుల మీద గవర్నర్ జనరల్‌ను కలుసుకున్నాడు. భారతీయ ప్రజలమీద కేరికున్న మమకారం అలాంటిది.

### వ్యవసాయరంగంలో కేరి

బ్రైనార్డ్ మిషనెరి సువార్త ప్రకటించడంతోపాటు, ప్రజల పేదరికపు నిర్మూలన విషయం కూడా తీవ్రంగా

ఆలోచించి వ్యవసాయం పద్ధతులలో కొన్ని మెళకువలు నేర్పేవాడట. ఆ విషయం తెలుసుకున్న కేరి, తన దృష్టి వ్యవసాయరంగం వైపు మళ్ళించాడు. ప్రజల భౌతిక అవసరాలలో, ప్రముఖంగా ఆకలి తీర్చడం గూడా తన బాధ్యతగా భావించిన కేరి తన దృష్టి అటువైపు మళ్ళించాడు. భారతదేశపు భూమి సారవంతమైంది. సాగునీటి వసతులు కూడా ఉన్నాయి. అయినా అన్నార్తుల సంఖ్య అధికంగా ఉండడానికి కారణాలేమిటి? అది కేరి మొదటి సందేహం. ప్రజలకు ఉత్తమమైన విత్తనాలు సేకరించడం తెలియదు. సరైన వ్యయసాయ పద్ధతులు తెలియదు. సాగు భూముల కన్న దేశంలో బీడుభూములెక్కువ. మొదట కూరగాయలు, పండ్లు విస్తారంగా పండించేందుకు రైతుల వద్దకు వెళ్ళి వారికి సోదహరణంగా నచ్చజెప్పాడు. హైబ్రిడ్ విత్తనాలు వాడి, మేలురకం కూరగాయలు, పండ్లతోటలు సాగు చేయవచ్చని రైతులకు దగ్గరుండి నేర్పించాడు.

విదేశాలకు ఉత్తరాలు వ్రాసి, శ్రేష్టమైన ధాన్యపు విత్తనాలు, అంట్లు, దుంపలు, కూరగాయలు, పండ్ల విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు తెప్పించి రైతుల వాడుకలోకి తెచ్చి భారతదేశంలో వ్యవసాయాభివృద్ధి కెంతగానో తోడ్పడ్డాడు. ప్రకృతికి రూపకల్పన చేసిన సృష్టికర్తను శ్లాఘించి, ప్రచారం చేయడంతోపాటు, ప్రకృతిని అన్ని కోణాల్లోంచి పరిశీలన చేయడం కేరి ప్రవృత్తి. వ్యవసాయ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేధావులతో ఉత్తరాల ద్వారా సంప్రదించి వారి సలహాలు రాబట్టేవాడు. ప్రవీణుల ఉద్దేశ్యాలను, వారు వ్రాసిన పుస్తకాలను, కరపత్రాలను తెప్పించి, భారతీయ భాషలలో అనువదించి, ముద్రించి రైతులకు పంచిపెట్టేవాడు.

ఉత్తర భారతదేశంతో తనకున్న అనుభవాన్ని పురస్కరించుకుని, ఆయా రంగాలలో ప్రజలకు తోడ్పడు తుండేవాడు. సాగుభూమి స్వభావాన్ని పరీక్షించి, భూమికి తగిన పంటలు నిర్ణయించి, మంచి విత్తనాలు, తగిన పరికరాలు ఉపయోగిస్తూ వ్యవసాయం చేసే విధానాలు రైతులకు నేర్పి, హైబ్రిడ్ కొమ్మల ద్వారా పండ్లలో అధిక దిగుబడి సాధించే మెళకువలు నేర్పాడు. బీడుభూములను సాగుభూములుగా పరిమార్చి, గోధుమ, జనుము, కొత్తరకం కూరగాయల పంటకు నాంది పలికాడు. చెట్టు నాటడం, పెంచడంలో కేరికి మంచి ఆసక్తి, నైపుణ్యముంది. సెరంపూరు తోటలో, ఉద్యానవనాలు అందుకు తార్కాణాలు. కలకత్తా బొటానికల్ గార్డెన్స్ స్వరూపాన్నే మార్చి నేత్రానందన మైన నందనవనంగా తీర్చిదిద్ది విశ్రామస్థలంగానే కాకుండా, పర్యాటక కేంద్రంగా రూపొందించాడు. విలియం ఉత్తమ సేవలకు గౌరవసూచకంగా, జ్ఞాపికగా ఆ గార్డెన్స్‌లో విలియంకేరి నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈనాటి పర్యాటకులను అదొక ప్రత్యేక ఆకర్షణ. ప్రభుత్వం అంతటితో సరిపెట్టుకోకుండా, కేరికి వ్యవసాయాభివృద్ధిపై నున్న శ్రద్ధను బట్టి వ్యవసాయాభివృద్ధి కార్యదర్శిగా కేరిని నియమించారు. లార్డ్ హేస్టింగ్స్ సతీమణి ఆ కేంద్రానికి ధర్మకర్తగా వ్యవహరించారు. చాలాకాలం ఆ సేవాకార్యకలాపాలకు మణులు పొదిగిన మహరాజ కిరీటంగా వెలుగొందాడు.

**అవనిక జారింది**

వృద్ధాప్యం భారంగా, క్రూరంగా మీదపడింది. కర్రచేతికొచ్చింధి. మనిషిగా ప్రొద్దువాలినా, మనసు మడతల్లోని జ్ఞాపకాలు అలాగే నిక్షిప్తంగా ఉన్నాయి. మారుమూల కుగ్రామంలో అనామక కుటుంబంలో పుట్టిన ఆ విలియంకేరి ఎక్కడ? 45 భాషల్లో బైబిలును అనువదించిన ఈ కేరి ఎక్కడ? నామకార్థపు చిన్న బస్తీలో మూలన కూర్చొని, దినమంతా చెప్పులు కుడుతూ, ఆ జీతపు రాళ్ళతో నికృష్ట జీవినం కొనసాగించిన ఆ కేరి ఎక్కడ? ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సెరంపూర్ విశ్వవిద్యాలయం అధినేతైన ఈ కేరి ఎక్కడ?

నాస్తా అయ్యాక కొంత తడవు విశ్రాంతి తీసుకున్నాకనే బయటకు వెళ్ళమని భార్య గ్రేస్ బ్రతిమలాడుతున్నా పట్టించుకోకుండా కర్ర చేతబట్టుకుని గడప దాటాడు. ఎడమవేపు గ్రంధాలయం. అటువేపొక మాటు నిశితంగా చూశాడు. కళ్ళు వాల్చి, పెదవి విరిచాడు. అక్కడ పనేమిలేదు. చదువవలసింది కూడా ఏమీ లేదు. కుడివేపు ప్రింటింగ్ ప్రెస్ నిశ్శబ్దంగా ఉంది. జనసంచారం లేదు. ఆ రోజు సెలవు. ఆదివారం మరో గంటలో ఆరాధన

ప్రారంభమవుతుంది. వెళ్ళినా ఎక్కువసేపు కూర్చోలేదు. మధ్యలో లేచిరావడం బాగుండదు. ప్రసంగమెవరిదో? కృష్ణప్రసాద్ అనుకుంటాను... అలా అలా ఆలోచిస్తూ తన తోటవైపు చూశాడు. అటువైపే చూస్తూ, ముందుకు సాగాడు. అప్పటివరకు నిశ్చలంగా ఉన్న కొమ్మలు, రెమ్మలు కదిలి ఊగిసలాడ ప్రారంభించాయి. ఎటెటో తిరిగున్న పూలు, ఇటు కేరివేపు తిరిగి చూస్తున్నట్టనిపించింది.

జగదీశ్ చంద్రబోస్ వృక్షజాతికి జీవముందని తెలుసుకుంది ఇతరులకు తెలియజేసింది కేరి తరువాతనే. జీవమేనా? దానితోపాటు ప్రేమ, విశ్వాసం లాంటి సుప్రియ ఆవేశాలు కూడా ఉన్నాయా? అదేమో కేరికి తెలియదు. కేరి చేతివేళ్ళ స్పర్శకు పుష్పాలు స్పందిస్తాయి. పలకరింపుకు పరవశిస్తాయి. అలా జరుగుతుందో లేదో ఇతరులు నమ్మశక్యంగాని భ్రమ. కాని అది విలియం కేరి అనుభవం. అనుభవంలో పొందుతున్న అనుభూతి. కొన్ని పుష్పాలపైన చేతులుంచి, పలుకరించి - సిమెంట్ బెంచిపైన కూర్చున్నాడు. దక్షిణపు గాలి వీస్తుంది. కలగలిసిన పూల పరిమళాలు, ముక్కుపుటాలు తాకుతుంటే హాయనిపించింది.

బెంచిప్రక్కనే ఉంది తెల్లగులాబి మొక్క పూలకంటే ముళ్ళే ఎక్కువ. అందుకని దాన్ని పెరికివేసి మరొక జాతిమొక్కను నాటాలా? కేరి పెదవులపైన చిరునవ్వు. "ఒక్క పువ్వుకోసం వేయి ముళ్ళయినా భరిస్తాను. ఒక్క సుఖం కోసం వెయ్యి కష్టాలయినా సహిస్తాను" అనుకున్నాడు. అలాంటిదే తన జీవితం కూడా. క్రీస్తు పనిలోనే దివారాత్రులు తలమునకలవుతూ, విరామంలో ముకుళిత హస్తాలతో, ఆకాశం వేపు చూస్తూ, "ఒకసారి కనిపించవా ప్రభూ!" అంటూ తనలో తాను గొణుక్కుంటాడు. అలాగని కేరి క్రీస్తును చూడలేదనికాదు. ప్రకృతి అణువణువునా దేవుడున్నాడు. గనుకనే కేరి ప్రకృతిని ఆరాధిస్తాడు. ప్రకృతిలో ప్రతి వస్తువునూ, జీవినీ కేరి ప్రేమిస్తాడు. భారతదేశం మీద, ప్రజలమీద విలియం కేరి కున్నంత ప్రేమ ఏ భారతీయునికీ లేదేమో. అందుకే, "వచ్చి కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకొని పొమ్మని" ఇంగ్లాండు నుండి ఎన్ని ఆహ్వానాలొచ్చినా కేరి చలించలేదు. వయోభారంకన్నా తీరికలేని పనిభారంతోనే విలియంకేరి త్వరగా వృద్ధుడయ్యాడు.

సువార్త సేవ తగ్గించాడు. ప్రసంగాలకు వెనుకాడుతున్నాడు. కాని అనువాద రచన, తోటపని ఆఖరుదాకా మానుకోలేదు. కొత్తనిబంధన బెంగాలి అనువాదం ఎనిమిదో విడత సవరించి ముద్రించాక, ఆ దినం అన్నాడు. "నాపని ముగిసింది. చేయవలసిందేమీ లేదు. ప్రభువు పిలుపు కోసం ఎదురు చూడడం మినహా"

1834వ సంవత్సరం జూన్ 9వ తేదీ సోమవారం కేరిని దర్శించిన మార్ష్‌మన్ "కలకత్తా వెళ్ళొస్తాను అని చెప్పడానికొచ్చా"నన్నాడు. కేరి మౌనంగా ఉన్నాడు. మార్ష్‌మన్ ప్రార్ధనకు మోకాళ్ళూనుతుండగా, కేరి కూడా ఆ ప్రయత్నం చేశాడు. ఇద్దరూ కొంచెంసేపు ప్రార్ధనలో గడిపారు. అదే వారి ఆఖరు ప్రార్ధన. కేరి భార్య గ్రేస్ అడిగింది.

"ఇంతకూ ఎవరొచ్చారో తెలుసా? ఎవరితో కలిసి మీరిప్పుడు ప్రార్ధన చేసింది?" తేలిక మనస్సుతో అడిగింది. గ్రేస్. కేరి నవ్వుతూ, తన స్నేహితుడు మార్ష్‌మన్ చెయ్యి పట్టుకొని నొక్కుతూ, "తెలుసు" అన్నాడు. ఆఖరు మాట కూడా అదే. మార్ష్‌మన్ తిరిగి రాకముందే భార్య బిడ్డలు చుట్టూతా ఉండగా ఆఖరు శ్వాస విడిచాడు. ప్రభువు చెంతకు చేరుకున్నాడు. ఆ తర్వాత ఏమి జరిగింది. ఆఖరు వీడ్కోలుకు, నివాళులర్పించేందుకు ఎవరెవరు వచ్చారనేది ఇక్కడ ఇప్పుడు అప్రస్తుతం. కలకత్తాకు వస్తూ ఆయనేమీ తెచ్చుకోలేదు. కలకత్తా విడిచిపోతూ ఏమీ తీసుకుపోలేదు. అలాగు భూమిమీద ఏమీ మిగల్చలేదు. కీర్తి మినహా.

కేరికి దేవునితో చిక్కటి అనుభవముంది. ఆయనంటే ఏమిటో తెలుసు. ఆయనకేం కావాలో తెలుసు. గొప్పకార్యాలు దేవునికే సాధ్యమని తెలుసు. అందుకే ఎప్పుడూ అంటుండేవాడు.

**"దేవుని నుండి గొప్ప కార్యాలకోసం ప్రతీక్షించు దేవునికోసం అరుదైన కార్యాలు సాధించు."**

# సువార్తికుడిగా జాన్ డేవిడ్

అరుణ్‌కుమార్ కె. మహంతి, డైరెక్టర్, ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్

**సువార్తికుల సాక్ష్యములు :**

**టి. సామ్యూల్ :**

తల్లిబోయిన సామ్యూల్ అను నేను పోతురెడ్డిపల్లి గ్రామములో హిందూ కుటుంబంలో (తెలగ ఉప్పర) జన్మించాను. మా తల్లిదండ్రులు శ్రీరాములు, మద్దిరావమ్మ విగ్రహారాధికులు. మా ఇంటి దేవతలు అంకమ్మ, గంగానమ్మ, తిరుపతమ్మ, వెంకటేశ్వరస్వామి, పోలేరమ్మ. మేము ఏ జంతువులనైనను 2సం॥లు పెంచి దేవతలకు బలిగా ఇచ్చేవారము. అంతేకాదు అందరిని పిలిచి బలియిచ్చిన దానిని పంచిపెట్టేవారము. ఆ సమయంలో నేను బాలుడిగా ఉన్నప్పుడు మాకు 3 ఎకరాలు పొగతోట ఉండేది. ఆ పొగ తోటలోకి ప్రతిరోజు రాత్రి భోజనం తీసుకువెళుతూ ఉండేవాడిని. అయితే పొలిమేర దాటి పొలంలోకి వెళ్ళాలి. ఆ పొలిమేరలో ఎవరో "కాళికా"శక్తిని పెట్టి బాగు చేసుకొని వెళ్ళారు. అది నేను దాటి వెళ్ళడంతో అది నన్ను ఒక ఫర్లాంగు దూరంగా దుమ్ములో నెట్టుకుంటూ క్రింద పడేసింది. ఆ సమయంలో నన్ను హాస్పిటల్‌కు తరలించారు. కాని డాక్టర్లు ఎవ్వరివల్లా కాలేదు. ఎక్కడికి వెళ్ళినా ప్రయోజనం లేదు. మా దేవతల్ని కొలుస్తున్న వారిని అడిగితే పెంట త్రొక్కాడు అది కడుక్కుంటే మేము బాగుచేస్తాము అని దేవతలు చెబుతున్నాయి అని చెప్పారు. పందులు బలిగా ఇచ్చాము. అయినా ప్రయోజనం లేదు. డాక్టర్ల వల్లగాని, దేవతల వల్లగాని ఏ మాత్రం ప్రయోజనం లేకుండాపోయింది. అయితే ఒకరోజు తెల్లవారుజామున "గంటా సాయిబు" మా ఇంటి ముందుకు వచ్చి 'ఏ కాళికా తప్పుకో' అని అంటున్నాడు. అప్పుడు మా అమ్మ నాన్న ఏమిటయ్యా అడుగుతున్నావు? అని అడిగితే ఆయన – మీ పిల్లవాడిని కాళికా శక్తి పట్టి ఉంది అన్నాడు. అది ఎట్లా పోతుంది అంటే నేను బాగు చేస్తా అన్నాడు. ఇల్లంతా ముగ్గులు వేసి 5 తట్టలతో మనిషి బొమ్మ వేసి ఆ బొమ్మ మీద మనిషి ఎముకల్ని పెట్టాడు. బాగు చేశాను అని చెప్పాడు. అయినా మాత్రం ప్రయోజనం లేదు. ఎంతోమంది భూతవైద్యులు, డాక్టర్ల దగ్గరకు వెళ్ళినా ప్రయోజనం లేదు. అప్పుడు కలపాముల నుండి మా బంధువులు వచ్చి ప్రార్థనకు పంపించమని అంటే – ఆ మాలా మాదిగ దేవుళ్ళకి మేము రాము అన్నారు. మేము అలానే బాధపడుతూ 6 నెలలు గడిచిపోయింది. అయితే మళ్ళీ కనకదుర్గ దగ్గరకు వెళితే ప్రేగునొప్పి అని చెప్పింది. అయితే మరలా ఎక్కువైతే బాధ కలిగి హాస్పిటల్ పాలయ్యాను. ఆ సమయంలో నా కళ్ళు తిరిగిపోయి మనసు సరిగా పనిచేసేది కాదు. ప్రార్థన వారు మళ్ళీ వచ్చి దేవుని దగ్గరకు వస్తే దేవుడు నిన్ను బాగుచేస్తాడు అని చెప్పినారు. అయినా వినకుండా హాస్పిటల్‌లోనే ఉన్నాము. డాక్టర్ ఇతడు బ్రతకడు తీసుకొని వెళ్ళమన్నారు. అప్పుడు ఆ సమయంలో తిరిగి మా ఇంటికి తీసుకువచ్చారు. ఒక దైవజనుడు నా దగ్గరకు వచ్చి, సువార్తను ప్రకటించి నీ పాపములు ఒప్పుకున్నట్లయితే యేసుక్రీస్తు ప్రభువు నిన్ను రక్షించి స్వస్థపరుస్తాడు అని చెప్పాడు. వాక్యము విపులముగా బోధించిన తరువాత జన్మపాపము కర్మపాపము నాలో ఉన్నదని గ్రహించాను. వెంటనే నా పాపములు ఒప్పుకొని యేసుక్రీస్తు ప్రభువును నా సొంత రక్షకునిగా అంగీకరించి రక్షణ అనుభవము కలిగియున్నాను. తరువాత యేసు తన గాయపడిన హస్తము చేత నన్ను ముట్టి సాతాను బంధకాల నుండి విడిపించి స్వస్థతనిచ్చాడు.

నేను రక్షణ పొందిన తరువాత 7సం॥లు విశ్వాసిగా ఉన్నాను. ఎక్కడ మీటింగ్స్ జరిగినా అక్కడకు వెళ్ళి సాక్ష్యం చెబుతూ ఉండేవాడిని. ఒక మీటింగ్‌లో దేవుడు నన్ను "యెషయా 60:1-4" ద్వారా సేవకు పిలుచుకున్నాడు. అప్పటినుండి నేను 2 సం॥లుగా సొంతగా సేవ చేస్తున్నాను. విస్సన్నపేటలో జరిగిన సువార్త కూడికలకు నేను హాజరైనపుడు అక్కడ సువార్తికులు ఎస్. జాన్‌డేవిడ్

అయ్యగారు నన్ను కలిసి వారి యొక్క సహవాసములోనికి రమ్మని పిలిచారు. నేను ప్రార్థించి కనిపెట్టి ఎ.ఎం.జి. సువార్త సేవా పరిచర్యలో కొనసాగుచున్నాను. మా సంఘ సభ్యులు 200మంది ఉన్నారు. వారిలో బాప్తీస్మం తీసుకున్నవారు 120 మంది. ఈ విధంగా దేవుని సేవలో ముందుకు కొనసాగుతున్నాను. మా కొరకు ప్రార్థించండి.

ఇట్లు
టి. సామ్యూల్,
పోతురెడ్డిపల్లి,
కృష్ణాజిల్లా

**ఎస్.అబ్రాహాము :**

నాపేరు శ్రీరామ అబ్రాహాము. మా తల్లిదండ్రులు ఎల్.పెదవెంకటయ్య, పెదవెంకటమ్మ. నేను బొగ్గులగొంది యానాదకాలని, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లాలో సేవ చేయుచున్నాను. నాకు 60 సంవత్సరాలు. మాది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. నేను ఎరుకుల కులమునకు చెందినవాడను, నా పూర్వపు పేరు యస్.వి.రామస్వామి. నేను హిందూ మతమునకు చెందినవాడను. సోదె చెప్పుట, త్రాగుడు, ఒకరికొకరు తగాదాలు పెట్టుకొని కొట్టుకోవడము, నేర పరిశీలన కొరకు నూనె కాగబెట్టి కాగే నూనెలో చేతులు ముంచడము, ఇలాంటి మూర్ఖపు పనులు గ్రామములో జరుగకూడదని ఊరి ప్రక్కన గుడిసెలు వేసుకొని జీవించే వారము. మా కులమువారు గ్రామములో ఉండుట గ్రామస్తులు ఎవరు ఒప్పుకోరు. ఇలాంటి స్థితిలో ఉన్నాము.

మా గ్రామములో సువార్త ప్రకటించుచుండగా నేను వారితో ఎన్నో అడ్డు ప్రశ్నలు వేసినవాడను. నా ఇంటికి కొంతమంది విశ్వాసులు, దేవుని సేవకులు వచ్చి సువార్త ప్రకటించారు. “మా దేవతలు చాలామంది ఉన్నారు. వారితో మీ దేవుడు సమానం కాలేదు” అని చెప్పి, వారిని వెళ్ళ గొట్టాను. నా స్వంత గ్రామమైన ఆవులవారిపల్లె సమీపము నందు నల్లగండ్ల గ్రామము నందు దైవజనులు సువార్త ప్రకటించుచుండగా అచ్చటకు నేను వెళ్ళినాను. యేసునందు విశ్వాసముంచి 2-10-1962 తారీఖున ప్రభువైన యేసుక్రీస్తును నమ్ముకున్నాను. కీర్తన 32:5 ప్రకారము దేవుని సన్నిధిలో నా పాపములను ఒప్పుకుని రక్షణ భాగ్యాన్ని సంపాదించుకున్నాను. ఆ తరువాత బాప్తీస్మము పొందాను. ఆ తరువాత దేవునిసేవకు వాక్యము ద్వారా పిలువబడితిని. కనిగిరి పట్టణంలోని బొగ్గులగొంది, యానాదికాలనీలో సువార్త చేయుచున్నాను. సుమారు 50 మంది కూడుకొను చున్నారు. ఇంకా బాప్తీస్మాలకు సిద్ధపాటులేదు. నూతనంగా ఏర్పాటుచేసిన సంఘము మరియు బాప్తీస్మముల సిద్ధపాటు కొరకు ప్రార్థించండి. సుమారు 15 సంవత్సరాల నుండి క్రిస్టియన్ అసెంబ్లీలో సేవచేయుచున్నాను. అగ్రకులముల మధ్య నిమ్నజాతుల మధ్య సేవచేయుచున్నాను.

**నా సేవాజీవితంలో చేదు అనుభవము :** నా సువార్త పరిచర్యలో ఎదురైన చేదు అనుభవాన్ని చెప్పకపోతే నా సాక్ష్యం సంపూర్ణంగా ఉండదు. ఒకరోజు నేను కరపత్రాలు పంచుతుండగా ఒకతను తన స్నేహితులతో కలసి వచ్చి నాతో వాదించడం మొదలుపెట్టాడు. వారు పూజించే దేవుళ్ళకన్నా క్రీస్తు ఏరకంగా గొప్పవాడో నిరూపించమని నన్ను సవాల్ చేశాడు. వారి కోపాలన్ని గమనించినపుడు వారు నన్ను కొట్టడానికే నిశ్చయించుకున్నారని అనుకున్నాను. సువార్తకొరకు తమ ప్రాణాలిచ్చిన సువార్తీకులెందరో నాకు గుర్తుకు వచ్చారు. నేను బైబిల్ నుంచి కొన్ని వచనాలను వారికి చదివి వినిపించి, వారు వారి దేవుళ్ళకు చేసే పూజలు వ్యర్ధమని చెప్పాను. నేను వారికి ఈ సంగతులు చెబుతుండగా, నన్ను చెట్టుకు కట్టెయ్యడానికి వారు తెచ్చిన తాడును పారవేసిరి. వారు తమతో పాటు తీసుకువచ్చిన కొడవళ్ళు క్రిందపడేశారు. వారు నన్ను చాలా గౌరవించి, నాకు మంచి భోజనం పెట్టి మా ఇంటికి పంపించారు. తరువాత కొన్నిరోజులకు వారిలో కొందరు నా వద్దకువచ్చి క్రీస్తుయొక్క కృపారక్షణను పొందారు. ఇంత చేదైన అనుభవాన్ని, సువార్త ఇచ్చిన మధురమైన ఫలాన్ని నేను ఎన్నడూ మర్చిపోలేదు.

# సంఘవధువు



**ఒక విశ్లేషణ - శ్రీ బొప్పూరి విజయం , బేస్తవారిపేట**

" నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు. వానికి సాటియైన సహాయము వానికొరకు చేయుదు ననుకొనెను."

యెహోవ దేవుడు ఈ మాటలు అనటంలో ఆయన కేవలం మానవుని ఒంటరి తనాన్ని గూర్చి మాత్రమే చింతిస్తున్నాడా లేక తన భవిష్యత్తు ప్రణాళికను ఈ మాటల ద్వారా గూఢంగా ధ్వనింపజేస్తున్నాడా? అనేది కొంచెం ఆలోచింపదగిన విషయమే.

దేవుని మర్మముల విషయంలో మనకు అపో॥పౌలుగారి రచనలతో పరిచయం లేకపోయినట్లైతే దేవుడు కేవలం మనుష్యలను గూర్చి మాత్రమే ఈ మాటలు అన్నాడు అని భావించే వాళ్ళం. కాని అపో॥పౌలు రచనలతో పరిచయమున్న మనము రోమ5:14లో నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు. వానికి సాటియైన సహాయము వాని కొరకు చేయుదుననుకొనెను."

యెహోవ దేవుడు ఈ మాటలు అనటంలో ఆయన కేవలం మానవుని ఒంటరితనాన్ని గూర్చి మాత్రమే చింతిస్తున్నాడా లేక తన భవిష్యత్తు ప్రణాళికను ఈ మాటల ద్వారా గూఢంగా ధ్వనింపజేస్తున్నాడా? అనేది కొంచెం ఆలోచింపదగిన విషయమే.

దేవుని మర్మముల విషయంలో మనకు అపో॥పౌలుగారి రచనలతో పరిచయం లేకపోయినట్లైతే దేవుడు కేవలం మనుష్యలను గూర్చి మాత్రమే ఈ మాటలు అన్నాడు అని భావించే వాళ్ళం. కాని అపో॥పౌలు రచనలతో పరిచయమున్న మనము రోమా5:14 చదివిన తరువాత ఆదాము రాబోవు వానికి అనగా క్రీస్తుకు ముంగుర్తు అనుకోకతప్పదు.ఆదాము మన ప్రభువైన యేసుక్రీస్తుకు ముంగుర్తు అయితే ఆదామును గూర్చి దేవుడు పలికిన ప్రతి మాట ఆయన తన అద్వితీయ కుమారుడైన క్రీస్తును గూర్చి కూడా పలికినవై ఉండాలి. ఎందుకంటే ఆదామునకును క్రీస్తునకును అనేక విషయాలలో చాలా దగ్గరపోలికలున్నవి. ఆదాము దేవుని కుమారుడని చెబుతున్న పరిశుద్ధ బైబిలు గ్రంథమే క్రీస్తుకూడా దేవుని కుమారుడేనని చెబుతున్నది. ఆదాము ఒక పాతనిబంధన జాతికి మూల పురుషుడైతే, క్రీస్తు మరొక నూతన నిబంధన జాతికి మూలపురుషుడు.

నరుడు ఒంటరిగా ఉండుట మంచిది కాదు.వానికి సాటియైన సహాయము వానికొరకు చేయుదునని యెహోవా దేవుడు అనుకున్నాడు. అంటే ఆదాముకు భార్యను అనుగ్రహించాలని అనుకున్నాడన్న మాట. అలాగైతే ఆదాముతో పాటు క్రీస్తుకు కూడా భార్యను అనుగ్రహించాలనే తలపు దేవునికి ఉందనే విషయం అర్థమవుతూనే ఉంది. భార్యను సంపాదించుకొనుటకై మొదటి ఆధాము గాఢనిద్ర పోవలసి వచ్చింధి. కాని ఇక్కడ మీకు ఒక విషయం గుర్తు చేయాలి. సాధారణంగా మనవారెవరైనా మరణిస్తే వారి సమాధిపై ఫలాన వారు ఫలాన దినమున ప్రభువు నందు నిద్రించిరి అని వ్రాయిస్తాము. కనుక ఇచ్చట మరణము అంటే నిద్ర అని, నిద్ర అంటే మరణము అని గ్రహింపగోర్తాను. అపో.పౌలు భక్తుడు కూడ "సహోదరులారా! నిరీక్షణలేని ఇతరుల వలె మీరు దుఃఖపడకుండు నిమిత్తము నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టము లేదు" (1థెస్స 4:13) అని మరణించిన వారిని గూర్చి వ్రాస్తాడు.

భార్యకోసం మొదట ఆదాము గాఢనిద్రపోయి ఆ గాఢనిద్రలో ప్రక్కటెముకను తీయుట ద్వారా గాయపడవలసి వచ్చింది. అలాగే కడపటి ఆదాము అయిన క్రీస్తు కూడ భార్యను సంపాదించుకొనుటకు అనేక శ్రమలు అనుభవించి బల్లెముతో ప్రక్కలో గాయపడి సిలువలో మరణము (గాఢనిద్ర) చెందవలసి వచ్చింది. ఆలాగున మనం గమనిస్తే ఆదాముకు, క్రీస్తుకు అనేక పోలికలు ఉన్నవి. ఈ పోలికలలో ప్రస్తుతం మనకు అవసరమైన పోలికలు రెండే రెండు. ఒకటి గాఢనిద్ర, రెండవది భార్యను సంపాదించుకొనుట ఈ రెండింటిని గురించి ధ్యానించుటకు ప్రయత్నిద్దాం.

# యోగ్యురాలు 8

**(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)**

**రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.**

**పిల్లల చదువు :**

ఇరువురికి వచ్చు జీతము స్వల్పమే! వారిద్దరు తినుటకును, ముగ్గురు కాలేజీ చదువులలో, ఇద్దరు హైస్కూలు చదువుటకు డబ్బు చాలదు. అయినా ప్రభువుపై భారం పెట్టి ఎక్కువగా ప్రార్థించేది. ఆశ్చర్యరీతిన డబ్బులు ఎక్కడ నుండో వచ్చేశాయి. తన బిడ్డల అక్కరలు తెలుసుకొనుట, తల్లిగా ఎంత బాధ్యత వహించవలసియున్ననూ అన్ని అక్కరలు ప్రభువుకు చెప్పే అలవాటున్నది. ప్రభువు దగ్గర జవాబు పొంది అందరకు చెప్పేది.

**సంఘ సమస్యలు :**

అనేకులగు స్త్రీలు ప్రభువువైపు తిరిగి భర్తలు మార్పు చెందని వారు గలరు. వారు ఈ స్త్రీలను కొట్టి హింసలు పెట్టుచుండగా – వారందరి కొరకు అనేక దినములు ఉపవాసముండి ప్రార్థనలు చేస్తుండేది. తన శక్తి అంతయు ఉడిగిపోయేవరకు నిష్టగా ప్రార్థించి జవాబు పొందేది.

సంఘ పెద్దలలో గొడవలు రావడం చూచి ఏ మాత్రం నిరాశపడలేదు. ఒక దఫా దగ్గుబాడులో సభలు జరిగించుటకై తీర్మానం చేశారు. మోషేగారు అక్కడక్కడకు వెళ్ళి కొంత చందా డబ్బులు వసూలు చేశారు. అది విన్న పెద్దలు కొందరు – డబ్బులు పెత్తనం పంతులు గారిదా, మేము కూలివారమా అని తగవులేపిరి. దానికి మోషేగారు నాకెందుకులే ఈ గొడవ అని తలంచి యుండెను. సంతోషమ్మగారు ఈ సమస్య విని ప్రార్థించినది. మోషేగారితో నీవు నిజంగా సభలు జరగాలని ఆశిస్తున్నావా? అని అన్నది. జరగాలనే గదా డబ్బులు వసూలు జేసింది, వాళ్ళు అలా అంటుంటే ఇదంతా నాకెందుకు అని అన్నాడట. అమ్మగారయితే వెళ్ళి వారందర్ని క్షమాపణ కోరమని సలహా ఇచ్చింది. మోషేగారు అమ్మ మాట దేవుని మాటగా ఎంచి తగ్గించుకొనిపోయి క్షమాపణ అడిగెను. సమస్య అంతయు సమసిపోయినది. ప్రతి సమస్యకు ప్రార్థనే విరుగుడు అనేది సంతోషమ్మ సూత్రము.

**కపట సోదరుల విషయంలో :**

కొందరు ప్రత్యక్షంగా సంతోషమ్మ సేవకు వ్యతిరేకులు కాగా – కొందరు వారితో వున్నట్లుండి, అమ్మ మీద, మోషేగారి మీద నిందలు మోపుచుండగా విని వారి గూర్చి ప్రభువు దగ్గర ప్రార్థించినది. ఎవ్వరినీ ద్వేషించలేదు. దేవుని ప్రేమను మాత్రమే వారిపై చూపింది. అందువలన తర్వాత రోజులలో వారు రక్షించబడిరి. వారిలో కొందరు ఇప్పటికిని దేవునిసేవ చేయుచున్నారు. కపట సోదరులని తెలిసికూడ వారికొరకు ప్రార్థించుట, వస్తువులు కావలిసినవి వారు తీసుకొనుటకు అనుమతించి ఎక్కువ ప్రార్థించేది. ప్రేమతో వారిని జయించుట నేర్చుకున్నది. ప్రతి పరిస్థితిని ప్రార్థనతో ఎదిరించేది.

**మగ సంతానం విషయం :**

సంతోషమ్మగారికి ఉన్నది ఐదుగురు ఆడపిల్లలే. ఐదుగురు ఆడపిల్లలను బట్టి ప్రభువును స్తుతించుచూ ఒక్క మగపిల్లవానిని దయచేయమని కోరి ప్రార్థించినది. అప్పుడు ప్రభువు, అమ్మా! నీకు మగపిల్లనివ్వనుగాని నీ కుమార్తెలకు మగపిల్లలను సంతానంగా ఇస్తానని వాగ్దానము నిచ్చెను. ప్రతి చిన్న విషయంలోను ఎవ్వరిని సలహాయడుగదు, కాని ప్రార్థించి దేవుని అడుగుచుండునది. ప్రభువు మాట్లాడిన దగ్గర నుండి, గొప్ప సంతోషము ఆమెలో వెల్లివిరిసినది.

**దేవుని ఆత్మ విషయము :**

సంఘము ఉజ్జీవించబడవలయునంటే పరిశుద్ధాత్మ తాకిడి అవసరమని గ్రహించినది. ప్రతిదినం

కూడిక ఏర్పాటు చేసినందున అనేకులు వాక్యం వినేవారు. కొందరు ప్రలాపించి పాపములు ఒప్పుకుంటుంటే, కొందరు ఆత్మ కార్యమును దూషించేవారు. వారి గ్రహింపుకొరకునూ ప్రార్ధించినది. కొంత కాలానికి అట్టి వారే మారుమనస్సు పొంది వెలుగులోనికి వచ్చారు.

### ప్రవచనం నెరవేర్పు :

సంతోషమ్మగారు భక్తి తీవ్రతతోనున్నపుడు ఆత్మ కృపలెన్నియో కలిగియుండేది. దేవుని ఆత్మ శక్తి ఆవహించినపుడు భాషలు కూడ మాట్లాడేది. దానికి తగిన నిష్టగా బ్రతికేది. రాబోవు విషయాలు ప్రవచనము రీతిగా అనేకము చెప్పేది. వాటిలో కొన్నింటిని ఇక్కడ పొందుపరచు చున్నాను.

### జయప్రదమ్మ విషయం :

ప్రభువు ఒక దినం దర్శనంలో పెద్ద కుమార్తె డాక్టర్‌గా చదువును అని చెప్పెనట. ఆ విషయం మోషేగారికి చెప్పగా ఆయన అంగీకరించలేదు. అవి ధనవంతుల చదువులు. మనం సామాన్య ఉపాధ్యాయులం. మనకెందుకు అని విచారించెను. నీకేమమ్మా! పంతులమ్మా! నీవు చెప్తావు. డబ్బులెక్కడ తెస్తాము అన్నాడు. ఇంతలో పెద్దమ్మాయి పి.యు.సి.పాసైనది. మోషేగారు బి.యస్.సి.లో చేర్పించెను. కాలేజికి పంపేటప్పుడు ప్రార్ధనచేసి పంపుము అని సంతోషమ్మ గారి దగ్గరకు తెచ్చారు. అమ్మ ప్రార్ధన చేయనన్నది. సరే! నీవు చేయకపోతే నేనే ప్రార్ధించి పంపుతాను అని ప్రార్ధించి తీసుకెళ్ళాడు. గాని ఆ తర్వాత ఒక మహమ్మదీయ సోదరుని సహకారంతో పెద్దమ్మాయి డాక్టరు చదివి ఇప్పుడు క్షేమముగా ఉన్నది. అమ్మగారు దేవుడి దగ్గరనుండి వాక్కును పొంది ప్రవచించు చుండెడిది.

### ఇంటి విషయం :

మోషేగారు కొంత పొలం కొని దానికి కావలసిన ఏర్పాట్లు చేయవలెనని తలంపుతో యుండెను. అప్పుడు సంతోషమ్మగారు ప్రార్ధించి ఇలా చెప్పినది. అయ్యా! ప్రభువు పొలం కొనవద్దన్నాడు గాని, దైవసేవకు సేవకుల విశ్రాంతి తీసుకొనుటకై ఒక ఇల్లు చాలు అని అన్నాడు అని చెప్పినది. అమ్మ మాటను బట్టి పొలం కొనుట మానివేశారు. అప్పుడు ఇల్లు మాత్రం కట్టలేదు. అమ్మ ప్రభువు దగ్గరకు వెళ్ళిన తర్వాత ఒకరోజు అగ్నికి ఆ ఇల్లు కాలిపోయినది. అప్పుడు మోషేగారికి సంతోషమ్మగారి మాటలు జ్ఞప్తికి వచ్చాయి. ఈ ఇల్లు కాలిపోవలసిందే. సంతోషమ్మగారి మాట నెరవేర్చలేకపోయాము అనుకొని కన్నీటితో భార్య ప్రవచనం జ్ఞప్తికి తెచ్చుకొనిరి. తదుపరి ప్రార్ధించగా దేవుడు తన సేవకులు విశ్రాంతికి వాడబడుచున్న ఒక చిన్న ఇంటిని ఇచ్చెను. అమ్మ ప్రవచనం నెరవేర్పుకు ఈ ఇల్లు ఒక నిదర్శనం.

### గ్రామముల సేవ :

దగ్గుబాడులో సేవ ప్రారంభించి, అనేకులగు హిందువులు మార్పు చెందుచుండిరి. దేవుని ఆత్మ ప్రేరణవల్ల ఒక రోజు ఇట్లు ప్రవచించెను. ఈ చుట్టుప్రక్కల గ్రామములలో ఉజ్జీవం దేవుడు పంపబోవుచున్నాడు అని చెప్పెను. ఆమె జీవించియుండగా ఇంకొల్లు, అనువాజిపాలెం, కారంచేడు, కేశవరపాడు, పావులూరు, ఇడుపులపాడులలో సేవకు ద్వారము వచ్చెను. అమ్మ చనిపోయిన తర్వాత ఇంకెన్నో గ్రామములలోను సేవ వ్యాప్తి జరిగినది. అనేకులగు ప్రజలు గొప్ప వెలుగును చూచిరి.

### సువార్తికుల గురించి :

దేవునికి సమీపముగా నుండి ప్రార్ధించుచుండగా ఒక దినం - ప్రభువు ఇట్లు తెలిపేను. మీరున్నది కుగ్రామమేయైనను కనీసం పదిమంది సువార్తికులు ఈ సేవలో లేవగలరు అని చెప్పెను. అమ్మ ప్రవచనం మేరకు ఇక్కడ నుండి పదిమందికి పైన పురుషులలోను, స్త్రీలలోను సువార్తికులుగా లేచి అనేక స్థలములకు వెళ్ళిరి. అమ్మ ప్రవచనాలు యెంతటి బలమైనవో గ్రహించగలము.

# గిద్యోనీయులు

**గిద్యోనీయుల సాక్ష్యములు - 2**

దక్షిణ భారతదేశములోని అంబ సముద్రము అనే ఓ చిన్న పట్టణంలో దైవ భక్తిగల కుటుంబములో నేను జన్మించాను. చిన్నతనము నుండి మేము పూజించే దేవుళ్ళని హృదయపూర్వకముగా ప్రార్థించి పూజించేవాడిని. చిన్నతనము నుండి ఉదయము మంత్రాలు చదువుతుండే వాడిని. నాకు పది సంవత్సరముల వయస్సు వచ్చినపుడు మా దేవుళ్ళందరిని దేవతలందరిని ఇంగ్లీషు భాషలో పూజించాలని ఆశించాను. కాని నాకు ఇంగ్లీషులో మంత్రాలు నేర్పేవారు దొరకలేదు.

ఒకరోజున మా తల్లిదండ్రులు - మా కుటుంబ స్నేహితులను చూడడానికి పొలంలో ఉన్న అతని ఇంటికి నన్ను తీసుకెళ్ళాడు. అక్కడ నేను ఆడుకుంటుండగా ఒక పక్షిగూటిలో గిద్యోనీయుల క్రొత్తనిబంధన గ్రంధము చెత్తా చెదారం మధ్యలో పడివుండడం చూశాను. దానిని నా చేతిలోనికి తీసుకొని శుభ్రం చేసి తెరిచాను. నా కండ్లు ప్రభువు నేర్పిన ప్రార్థన మీద నిలిచినవి. నాకు చాలా సంతోషం కలిగినది. ఇంగ్లీషు భాషలో ప్రార్ధనను నేను చూశాను. ఆ ప్రార్ధన నేను కంఠత పెట్టి దేవాలయములో విగ్రహముల ముందు ఇంగ్లీషులో చదివేవాడిని. ఈ విధముగా నాకు 17 సంవత్సరముల వయస్సు వరకు సాగింది.

ఒకరోజున 115వ కీర్తన చదువుతుంటే నేను తడబడ్డాను.

వచనములు నాలుగు నుండి ఎనిమిది వరకు -
వారి విగ్రహములు వెండి బంగారువి
అవి మనుష్యుల చేతిపనులు
వాటికి నోరుండియు పలుకవు
కన్నులుండియు చూడవు
చెవులుండియు వినవు
ముక్కులుండియు వాసన చూడవు
చేతులుండియు పట్టుకొనవు
పాదములుండియు నడువవు
గొంతుకతో మాట్లాడవు
వాటిని చేయువారును - వాటియందు నమ్మిక యుంచువారందరును నాటి వంటి వారైయున్నారు.

అప్పుడు సడన్‌గా నేను కూడా చలనము లేని విగ్రహాలను పూజిస్తున్నాను అనే భావన కలిగింది. తరువాత 11-12 వచనాలలో

యెహోవా యందు భయభక్తులు గల వారలారా
యెహోవా యందు నమ్మికయుంచుడి

ఆయన వారికి సహాయము, వారికి కేడెము, ఆయన మమ్మును మరచిపోలేదు. ఆయన మమ్మునాశీర్వదించును.

ఈ మాటలు నన్ను జీవముగల దేవుడైన యేసుక్రీస్తు రక్షణలోనికి నడిపించినవి. వెంటనే ఆయనను నేను నా స్వరక్షకునిగా స్వీకరించాను.

ప్రభువునందు నా విశ్వాసమును గురించి తెలుసుకొనిన నా కుటుంబమువారు బహు కఠినముగా నన్ను ఎదుర్కొన్నారు. అయినను రోజురోజుకు యేసుప్రభువు నందు నా విశ్వాసము బలపడుతూ ఉన్నది. నేను ఇంకా బలపడి వేదాంత విద్యనభ్యసించి పూర్తికాలము సేవకుడినిగా అవ్వాలని ఆశ నాలో బలీయమైనది. మా ఇంటిలో యేసుప్రభువు మీదనున్న పూర్తి వ్యతిరేకతను బట్టి ఇంట్లో వారికి తెలియకుండా బైబిల్ విద్య కాలేజీలో చదువవలెను. ఈ సంగతి వారు తెలుసుకొని నన్ను ఇంటిలోనుండి బయటకు పంపివేశారు. అయితే ప్రబువు నన్ను వదలకుండా పట్టుకున్నాడు. ఆయన మహిమార్ధము నేను యోచించిన ప్రతి విషయములో ఆయన జయము అనుగ్రహించాడు.

ప్రస్తుతము నేను ఇండియన్ పెంతికోస్తు సంఘములో ప్రాంతీయ పాస్టరుగా పనిచేస్తున్నాను. అక్కడ ప్రతివారం 5000మంది విశ్వాసులు ఆరాధనకు వస్తుంటారు. ఇక్కడున్న బేతేలు బైబిల్ కాలేజీకి నేను "డీన్"గా పనిచేస్తున్నాను. అది పెంతెకోస్తు సంఘములో ఒక శాఖ అయివున్నది.

గిద్యోనీయుల ద్వారా నేను పొందిన ఒక క్రొత్త నిబంధన ద్వారా ప్రభువు నాకిచ్చిన ఈ రక్షణకై ప్రభువునకు వందనములు.

# లియో టాల్‌స్టాయ్

లివ్ నికోలాయ్ టాల్ స్టాయ్ 1828 సెప్టెంబరు 9వ తారీఖున రష్యాలోని యాస్నాయా పోలానాలో అనగా తులా భాగములో జన్మించారు. తండ్రి కౌంట్ నిఖలాయ్ ఇల్లిబో 1812లో జరిగిన అంతర్యుద్ధములో నైపుణ్యము అనుభవము కలిగిన యోధుడు. తల్లి కౌంటెస్ మారియా. టాల్‌స్టాయ్ చిన్నతనములోనే అతని తల్లిదండ్రులు మరణించారు. కనుక వారి పిల్లలందరు బంధువుల దగ్గర పెరిగారు.

1844 ఖజనా యూనివర్సిటీలో లా మరియు ఓరియంటల్ భాషలు అధ్యయనం చేశాడు. అతనికి చదువు మీద ధ్యాస లేకుండినది. అందువలన మధ్యలోనే చదువుకు స్వస్థి చెప్పి యాస్నాయా పోలీనాకు వచ్చి ఎక్కువ కాలము మాస్కోలో ఉండి సెయింట్ పీటర్స్ బర్గులోను గడుపుచూ ఎక్కువ సొమ్ము జూదములో పోగొట్టుకొని అప్పులలో పడి 1851లో తన పెద్దన్నతో కలిసి కాకాసనస్‌కు వచ్చి సైన్యములో చేరాడు. ఈ సమయంలో అతను వ్రాయడం ప్రారంభించాడు. పాడయిపోతున్న సమాజముకు సంబంధించిన కథలను వ్రాయడం మాని అహింస - ఆధ్యాత్మిక మీద వ్రాయడానికి సైన్యములోను - యూరప్‌లో 1857లో సంచారము చేసిన అనుభవాలు ఆధారమైనాయి.

1857లో ఇతను పారిస్ వెళ్ళినపుడు అక్కడ బహిరంగముగా గవర్నమెంటు వారు ఉరితీసే కార్యక్రమము చూశాడు. ఆ భయంకరమైన అనుభవము అతని జీవితముమీద చాలా ప్రభావం చూపింది. వాసిలి బొట్కన్ అనే తన స్నేహితునికి వ్రాసిన ఉత్తరంలో - ప్రభుత్వము ప్రజలను తప్పుదారిలో నడిపించుటయే గాక ప్రజలను దారి తప్పేటట్లు చేస్తున్నది. కనుక నేను ఎప్పుడు ప్రభుత్వములో కలిసి పనిచేయను.

1861లో రచయిత అయిన విక్టర్ హ్యూగోను కలసి ఆయన రచనలు చదివాడు. అందులో "లెస్ మిజరబుల్" అనే క్రొత్త నవలను చదివి సంతోషించాడు. తరువాతి కాలములో టాల్‌స్టాయ్ వ్రాసిన వార్ అండ్ పీస్ అనే నవలను చదివితే ఆయన విక్టర్ హ్యూగో ద్వారా ఎంత ప్రభావితుడైనది తెలియగలదు.

తరువాత ఆయన 1861లోనే ఫ్రాన్సు దేశము వెళ్ళినపుడు జోసఫ్ ప్రూడాన్స్‌ను కలిశాడు. తరువాత బ్రుస్సెల్స్‌లో మారు పేరు మీద కొంతకాలం నివశించాడు. ప్రూడాన్స్ తర్వాత రచనకు లాగరిలోవిట్ లాపిక్స్ అనే పేరును వార్ అండ్ పీస్‌గా అని అర్థమిచ్చే టైటిల్‌తో ఫ్రెంచ్‌లో వ్రాశాడు.

తను చదువుకొనే సమయములో ప్రూడాన్స్‌తో సంభాషణ అంతటిని గురించి ఆలోచిస్తే - ప్రూడాన్స్ వలే చదువును - ముద్రణా కార్యక్రమమును - మరొకరు అర్థం చేసుకోలేరు అని నోటి పుస్తకములో వ్రాసుకున్నారు. అక్కడనుండి యాష్నియా పోలినాకి వచ్చి తన వద్ద నివశించే బానిసల పిల్లల కొరకు పదకొండు విద్యాలయములు నిర్మించాడు. అతని ఆదర్శ పాఠశాల ఎక్కువకాలం నిలువక పోవడానికి కారణం నాటి జార్ చక్రవర్తుల రహస్య పోలీసు దళం వారి బెదిరింపులే కారణం. ఏది ఏమైనా స్థానిక పాఠశాలలు ఒక ప్రత్యేకమైనవిగా గుర్తింపు కలిగినవి.

1862 సెప్టెంబరు 23న సోఫియా అన్‌ద్రినా బెహ్రా అనే అమ్మాయిని పెండ్లి చేసుకున్నారు. ఆమె తండ్రి ధనవంతుడైన ఒక డాక్టరు. ఆమెను అందరూ సాన్యా అని పిలిచేవారు. వారికి (13) పదముగ్గురు సంతానము.

వారి వివాహము లైంగిన వాంచలతో నిండి ఉండినది. తన వివాహము అయన తరువాత తన డైయిరీలను తన భార్యకు ఇచ్చాడు. ఇద్దరి మధ్య ఎటువంటి దాపరికము ఉండకూడదనే భావముతో. ఒక డెయిరీలో తన వద్ద ఉన్న బానిసలలో ఒకామెకు తన వలన ఒక కుమారుడు కలిగాడని వ్రాయబడి వున్నది. అయినప్పటికి వారి వివాహ జీవితం తృప్తిగానే సాగింది.

ఆ సమయములోనే వార్ అండ్ పీస్ వ్రాశాడు.

తన భార్య అన్ని పనులు చూసుకుంటూ అతని రచనలకు సహాయపడి ప్రూఫ్ దిద్దుతు ఉండినది. తరువాతి కాలంలో ఆయన జీవితం సంతోషకరంగా లేదు. ఆయన భావాలు తీవ్రమైనవిగా ఉండినందున అతని భార్యతో సంబంధం క్షీణిస్తూ ఉండినది. కారణం ఆయన తన సంపాదనను, ఆస్థిని, వదులుకొనే విధంగా ఆయన భావాలు ఉండినవి. తన రచనలమీద హక్కును కూడా అతను వదులుకొనేటట్లుగా కనిపించాయి.

టాల్‌స్టాయ్ రష్యాదేశమంతటిలో గొప్ప పేరున్న రచయిత. ఆయన సమకాలీనులైన రచయితలు ఆయనను ఉన్నత స్థానంలో ఉంచారు. ఆయనకు గొప్ప ఖ్యాతినిచ్చినవి – వార్ అండ్ పీస్, అన్నా కెరినిన్నా హడ్జి ములార్, ది డెత్ ఆఫ్ ఇవాన్ ఇల్లియాబ్. జీవించిన వారందరిలో ఆయన గొప్ప రచయితగా పేరుపొందాడు. ఆయన ఒక గొప్ప కళాకారుడు. గొప్ప మనస్తత్వవేత్త అన్నారు. ఒక తెగవారికి ఒక దేశమునకే కాక మానవాళికి అంతటికి సంబంధించిన నవలలు వ్రాశాడు. తన చిన్ననాటి అనుభవాలను కూడా ఒక నవలగా వ్రాశాడు. యవ్వనస్తునిగా ధనవంతునిగా తన జీవితాన్ని తన దగ్గర పనిచేసేవారితో అన్వయించుకొని వ్రాశాడు. ఆయన వ్యక్తిగత జీవితాన్ని ఆయన నవలలో చూడగలము.

క్రిమియన్ యుద్ధములో రెండవ పరిపాలనాధి కారిగా పనిచేశాడు. యుద్ధములోని అనేకమైన భయంకర మైన సన్నివేశములను తన నవలలో చిత్రీకరించడానికి ఈ అనుభవాలు ఆయనకెంతో సహకరించాయి. తన జీవితములో బానిసలతో ఏ రకంగా గడిపినది రచించాడు. 1871లో వ్రాసిన అన్నా కెరిన్నాలో ఒక పొగరుబోతు రష్యా ధనవంతుడు బానిసపిల్లతో ప్రేమలో పడిన సంగతి వ్రాశాడు. వ్యభిచారిణియైన స్త్రీ తనవంటి వేదాంతియైన భూస్వామితో సంబంధం పెట్టుకోవడం వ్రాస్తూ నాటి సంఘంలో ఉండిన దురాచారాలను మార్చడానికి ప్రయత్నించాడు. తన జీవితానుభవములనే కాక తన వ్యక్తిత్వం గల వారిని కూడా సృష్టించి వ్రాశాడు. వార్ అండ్ పీస్ లో మొత్తం 580 విభిన్న మనస్తత్వాలు కలిగిన పాత్రలను సృష్టించాడు.

నెపోలియన్ చక్రవర్తి దగ్గరనుండి సామాన్య మానవుల కుటుంబ జీవితం వరకు, రష్యాలోని మొదటి అలెగ్జాండరు రాజదర్బారు నుండి బోరోడాలి, ఆస్టర్‌లిట్‌లోని యుద్ధభూమి వరకు రచనలు చేశాడు.

సమాజము యొక్క తిరుగుబాటు ధోరణికి కారణాలు ఆయన వెదికాడు. చరిత్రలో నెపోలియన్ – అలెగ్జాండర్ వంటి అల్పులు అధికులగుటకు కారణాలు వెదికాడు. అయితే తను వ్రాసిన గొప్ప నవల వార్ అండ్ పీస్ కాని మరి అటువంటి కొన్ని గ్రంధాలు అసలు నవలలే కాదని ఆశ్చర్యకరమైన భావన వెలిబుచ్చాడు. అయితే ఆ విషయాన్ని ఎవరూ ఒప్పుకోరు. టాల్‌స్టాయ్ గొప్ప వేదాంత రచయితగానే చూస్తారు.

తన రచనలన్ని క్రైస్తవ సంస్కరణలే. 1886లో వ్రాసిన ఇవాన్ ఇల్లియచ్ మరణము – తరువాత ఏమి చేయాలి – అనే నవలలు నాటి చర్చి పరిపాలకులను విమర్శించేవిగా ఉండినవి. లోకం ఎంత గొప్పగా అతని నవలలను పొగిడినా అతను ఒప్పుకోలేదు.

ఆయన ఎప్పుడు సాధారణమైన రైతు దుస్తులను ధరించేవాడు. స్కూపెన్‌హార్ రచించిన – ఇష్టాన్ని ప్రతిబింబించే ప్రపంచము – అనే నవలను చదివిన తరువాత గొప్ప స్థితిలో నివశించే మానవుని నీతిగల జీవితమునకు నడువవలసిన జీవితము ఎటువంటిదో తెలుసుకొని యోగిగా మారాడు. – నేను ఈ ఎండాకాల మంతా ఏమి చేశానో తెలుసా? స్కూపెన్ హార్ ఆధ్యాత్మిక నవలలన్నీ చదివి అర్థం చేసుకుంటూ ఏ విద్యార్థి తన చదువు విషయంలో శ్రమించిన దానికంటే నేను శ్రమించి అర్థం చేసుకున్నాను అన్నాడు. తన నవలలో కూడా స్కూపెన్ హార్ భావాలను – ఒక వ్యక్తి తన్ను తాను ఉపేక్షించుకొనుట ద్వారా ఏమి లేని వాడవడానికి భయపడకూడదు అన్నాడు. క్రైస్తవుడైనా బుద్ధుడైనా హిందువైనా వారి సన్యాసత్వము పరిశుద్ధతకు దారితీస్తుంది. అప్పుడు మాత్రమే ఘనుడైనవాడు

**తరువాయి భాగం 24 వ పేజీలో**

## క్విజ్ ఫిబ్రవరి నెల ప్రశ్నలు 93

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**యోనా గ్రంథము**

**(రెండవ యెరోబాము రాజు ఇశ్రాయేలు రాజ్యమును ఏలుబడి చేయుచున్నప్పుడు యోనా ప్రవచించినాడు.**

**యోనా గ్రంథములో వ్రాయబడిన సంఘటన జరిగిన పిమ్మట ఆయన ప్రాముఖ్యమైన వ్యక్తిగా మార్పునొంది ఉంటారు. అష్షూరు రాజు వద్ద గొప్ప పలుకుబడి సంపాదించి ఉంటారు కాబట్టి ఇశ్రాయేలు రాజు వారి సరిహద్దు ప్రాంతాన్ని తిరిగి స్వాధీనపరచుకొన్నప్పుడు యోనా గారి ప్రసక్తి మనకు కనబడుచున్నది. IIరాజులు 14:25 )**

**1. ఓడ అడుగు భాగములో నిద్రించుటకు, ఆ నిర్భయతకు కారణమేమి?**

**2. కేవలం ఒక్క దిన ప్రయాణం చేసిన మేర బోధించి నినెవె పట్టణంలో అంతగొప్ప మార్పు (అష్షూరు రాజు కూడ మారే అంత గొప్ప మార్పు) ఎట్లు తీసుకొనిరాగలిగినాడు?**

**3. యోనా సముద్రములో వేయబడిన పిదప తుఫాను నిమ్మళించినదనియు నావికులు యెహోవా నామమున ప్రార్థించినారనియు వ్రాయబడింది. గ్రంథకర్తకు ఎలా తెలిసింది.**

## జనవరి నెల ప్రశ్నలకు జవాబులు:

**1.** అబ్రాహాము సంతానమైన ఏశావు అన్యజనుడా? ఎట్లా నిరూపించగలవు?

**జవాబు:** ఎదోము అనగా ఏశావు ఇశ్రాయేలీయుడైనప్పటికి ప్రభువు అతనిని అన్యజనుడిగా తీర్చెను. **ఓబద్యా 1:2**

**డిసెంబరు నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట)**

## ఈ నెల పోషకులు :

**డిసెంబర్ 22 నుండి జనవరి 20, 2013 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2500 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2500 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1500 |
| డా॥ పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 700 |
| అపోస్తులుడైన ఎబినెజరు | హైదరాబాదు | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీ కృపారావు | అమెరికా(ఆలకూరపాడు) | 3000 |
| శ్రీమతి మల్లెల కుమారి | బాపట్ల | 3000 |
| శ్రీమతి రేచెల్ సిరప్పా | అనంతపురం | 2000 |
| శ్రీమతి జయశీలిని శ్యాం | అమెరికా | 1500 |
| శ్రీ రూప్‌చంద్ చిలక | గుంతకల్లు | 1000 |
| శ్రీమతి ఐజక్ మణి | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి అరుణకుమారి | కదిరి | 1000 |
| శ్రీమతి కెజియా జాన్‌బాబు | చెన్నై | 1000 |
| శ్రీ పాపారావు | గుంతకల్లు | 500 |
| శ్రీమతి విజయలక్ష్మి మనోజ్ | చేబ్రోలు | 500 |
| రెవ. డా. ఎబినెజరు | విజయవాడ | 500 |
| శ్రీ విజయబాబు | గుంటూరు | 500 |
| శ్రీ జి.యస్.యస్. ప్రసాద్ | విశాఖ | 500 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 500 |
| శ్రీ కొడవటికంటి జోసఫ్‌రాజ్ | కందుకూరు | 500 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదారాబాదు | 500 |
| డా॥ జయకుమార్ రావు | విశాఖ | 500 |
| శ్రీమతి పార్వతి చంద్రశేఖర్ | చీరాల | 500 |
| శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ | నర్సరావుపేట | 500 |
| శ్రీమతి స్వర్ణ కస్తూరి | అద్దంకి | 500 |
| శ్రీ యిర్మియా | హైదరాబాదు | 500 |
| శ్రీ బ్రహ్మయ్య | మార్కాపూర్ | 500 |
| శ్రీ రాయన్న | నరసరావుపేట | 500 |
| శ్రీ సుకుమార్ | విజయవాడ | 300 |
| శ్రీ బొప్పూరి విజయం | బేస్తవారిపేట | 200 |

# విశ్వాసము - విజయము



ఎలక్షన్‌లో పదమూడు ఓట్లు మాత్రం వచ్చాయి. ఆ పదముగ్గురిలో పదిమంది క్రైస్తవ తోటి స్టూడెంట్సు. ఒకటి నాది. ఒకటి సుబ్బారెడ్డి, కోటిరెడ్డి. ఓడిపోయినా నా పేరు మాత్రం కాలేజి అంతా తెలిసిపోయింది. కాలేజిలో మొదటి నాటకంలో పిలచి పాత్ర ఇచ్చారు. మంచి పాత్ర. చక్కగా నటించా నన్నారు.

ఇద్దరం యన్.సి.సి.లో చేరాము. అందువలన వారానికి రెండురోజులు ఉదయాన్నే ఒకే సైకిల్ మీద ఆరుగంటలకు కాలేజి చేరేవాళ్ళము.

యన్.సి.సి. క్యాంపు హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్‌లో కొత్తగా కట్టిన అగ్రికల్చరల్ బిల్డింగ్‌లో వసతి ఇచ్చారు. స్నానానికి బయట పొలాల్లో దిగుడు బావిలోకి దిగేవారము. పగలు బద్వేల్ కోటకు రహదారి వేసేవాళ్ళము. అలా బయటికి వచ్చినపుడు దూరంలో గోల్కొండ కోట కనబడుతుండేది. ఇద్దరం కలసి స్నానానికి బయలుదేరి గోల్కొండ కోటవైపు మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరాము. గోల్కొండ కోట మా గురి. రెండు మైళ్ళు నడిచాము. ఓ గ్రామం వచ్చింది. గోల్కొండ కోట ఎంతదూరం? అని అడిగాము. ఎంత రెండు మైళ్ళు అన్నారు. మరలా నడిచాము. దారిలో కొండలు ఎక్కాము, దిగాము. ఒక చోట నడుము లోతు నీళ్ళున్న కాలువ లోనికి దిగి ఎక్కాము. మరలా ఓ గ్రామం వచ్చింది. గోల్కొండ కోట ఎంత దూరం? అని అడిగాము. ఎంతండి! కోసెడు (రెండుమైళ్ళు) అన్నారు. నడిచి కోటగోడ దగ్గర కందకము (నీళ్ళులేవు)లో దిగి అవతలికి వెళ్ళాము. ప్రవేశ ద్వారము ఎంతదూరము? అని అడిగాము. ఎంతండి కోసెడు దూరం అన్నారు. మా కాళ్ళు చచ్చుపడ్డాయి. ఇక వెళ్ళలేమని మళ్ళీ క్యాంపుకి కదలాలి కదా అని కూర్చున్నాము. దూరంలో కోటగోడకి రంధ్రము కనబడింది. అక్కడికి వెళ్ళాము. గోడవెడల్పు ఆరు అడుగులు. ఆ రంధ్రంలో గుండా నడిచి లోపలికి వచ్చాము. వంద గజాలలో తాటిచెట్టంత ఎత్తు మరొక గోడ ఉంది. అక్కడ మిలటరీవాళ్ళ కుటుంబాలు ఉన్నాయి. ఒక దారి చూపించారు. అటుగా వెళితే కోటలోపల రాజమహల్‌కి వచ్చాము. ఇక చాలు అనుకొని మా క్యాంపు బద్వేల్‌కోట కాబట్టి ఆ బద్వేల్ కోట చూస్తూ నడిచాము. సాయంకాలం ఏడు గంటలకు దిగుడు బావి వద్దకు వచ్చి స్నానం చేసి వస్తున్నట్లుగా నటించి లోపలికి వస్తే భోజనాలుకు అందరూ బయలుదేరు తున్నారు. వాళ్ళతో కలసి బోజనాలు ముగించాము. అలాంటి పరిస్థితులలో మా స్నేహం దినదినాభివృద్ధి అయింది. ఆఖరిరోజు హైదరాబాద్ అంతా ట్రక్కులలో తీసుకొని వెళ్ళి చూపించారు.

✦ ✦ ✦

ఉదయం కాలేజికి బయలుదేరి రోడ్డు ఎక్కేటప్పుడు ఆ మూలలో ఉన్న ఇంట్లో మనుష్యుల కనిపించారు. చాలాకాలంగా ఆ ఇల్లు ఖాళీగా ఉన్నది. పరీక్షగా చూస్తే కిటికీలో నుండి ఓ అమ్మాయి నన్ను చూస్తుంది. తలవంచుకొని కాలేజికి వెళ్ళిపోయాను. కాని కాలేజి నుండి వచ్చేటప్పుడు కాలేజికి వెళ్ళేటప్పుడు నాకు తెలియకుండానే తల కిటికీ వైపుగా తిరిగేది. ఎప్పుడో ఒకసారి తప్పితే ఎక్కువభాగం ఆ కిటికీలో అమ్మాయి కండ్లు నా వైపు చూస్తూనే ఉండేవి. అలా ఓ నెల గడిచిపోయింది. ఓ సాయంకాలం మా నాన్నతోటి మరొకవ్యక్తి మా ఇంటి బయట నిలుచుని మాట్లాడుకుంటున్నారు. నేను ఇంట్లోకి వెళ్తుంటే మా నాయన పిలిచి వీరు సామర్లకోటలో మనం ఉన్నప్పుడు నా స్నేహితుడు అని అన్నాడు. నేను నమస్కారము చేశాను. మా పెద్దబ్బాయి కాలేజిలో బి.ఎ. చదువుతున్నాడు అన్నాడు. నేను లోపలికి వెళ్ళిపోయాను. కిటికీ దగ్గర అమ్మాయి కండ్లు ఎప్పుడు మనసులో మెదలుతుండేవి.

ఓరోజు మా నాయన నువ్వు కాలేజికి వెళ్ళేటప్పుడు

ఆ మూలలో ఉన్న పద్మారావుగారికి ఈ కాగితాలు ఇవ్వు అని ఒక కవరు ఇచ్చాడు. నేను వస్తూ కిటికీ వద్ద నిలుచున్నాను. ఆ అమ్మాయి అలానే చూస్తూ కిటికీ వద్ద ఉన్నది. నేను కొంచెం తటపటాయించి గేటు తీస్తూ కిటికి వైపు చూచాను. ఆ అమ్మాయి అక్కడలేదు. లోనికి వచ్చి సార్! అన్నాను. లోపలనుండి ఆయన వస్తూ నాన్న పంపించారా? అని ఆ కవరు తీసుకున్నాడు. ఆ కండ్లు కనిపిస్తాయేమోనని చూచాను. కూర్చో బాబు అన్నాడు. నేను కూర్చుంటే లోపలివాళ్ళు కనబడరు. అందుకని నిలుచునే ఉన్నాను. ఆయన లోనికి వెళ్ళారు. ఇప్పుడు పుస్తకాలు పట్టుకొని ఓ సన్నని అమ్మాయి ఓణీ వేసుకొని ఉన్నది. ఎంత చక్కనిది అనుకున్నాను. నాకు దగ్గరగా బయటకు వెళ్ళింది. స్కూలు... ఈ అమ్మాయేనా? రోజు నాకొరకు కిటికీ వద్ద వేచి ఉండేది అనుకొంటుంటే వాళ్ళ అమ్మ బయటికి వచ్చి కూర్చోబాబు! అని శీలా! అని వెళుతున్న అమ్మాయిని లోనికి పిలిచింది. శీల..శీల..! అనుకొంటున్నాను మనస్సులో. శీల దగ్గరికి వచ్చి అమ్మ చేతిలో పెన్ను తీసుకొని వెళ్తూనే నా వైపు చూసి నవ్వింది. ఆ అమ్మాయి నా కంటె రెండు మూడు సంవత్సరాలు చిన్నది. కాని యవ్వనస్తురాలని ఆ తల్లిదండ్రులు అనుకోవడం లేదు. అందరి ఇండ్లలో ఇంతేకదా అనుకున్నాను. ఆ తల్లికి శీల నవ్వు చిన్నపిల్ల నవ్వు. కాని అది నాకు? కాని ఆనవ్వు ఇంతకుముందు నా క్లాస్‌మేట్ అమ్మాయి నవ్వువలెనే ఉన్నది. పోలికలు కూడా ఆ అమ్మాయివే. నా చూపులో లోపమయి ఉండవచ్చును అనుకున్నాను. కాలేజికి ఎంతో ఉత్సాహంగా బయలుదేరాను. దారిలో సుబ్బారెడ్డి వాళ్ళ అమ్మ ఉంటున్న ఇంటికి వెళ్ళడం, వాడు సిద్ధపడి బయలుదేరడం మామూలే. అంత హుషారుగా ఉన్నావేంటిరా? అన్నాడు నన్ను చూచి సుబ్బారెడ్డి.

ఏమిలేదు మామూలుగానే ఉన్నాను అన్నాను.

నీ ముఖం వెలిగిపోతుంది రా అన్నాడు. వాడితో స్నేహం అలాంటిది. ఇద్దరి మనసులో ఒకటే అనిపిస్తుంది. మా ఇద్దరి రూపాలు ఒకటే అంటారు చాలామంది. దారిలో అంతా చెప్పాను.

కాని శీల అంతా ఆ అమ్మాయిలాగే ఉంటుంది రా? అన్నాడు.

చూద్దాము అది కూడా తెలుస్తుందిలే అన్నాను.

కాలేజిలో ఆడపిల్లలు ఉన్నారు. అన్ని కులాల వాళ్ళు ఉన్నారు. క్లాసులో అడుగుపెట్టగానే క్లాస్‌రూం అంతా క్రొత్తగా ఉన్నది. సుబ్బారెడ్డి స్టూడెంటుని అడిగాడు ఏమయింది? అని.

కాలేజిలో చదివే ప్రెసిడెంటుగారి అమ్మాయి మీద ఎవరో వ్యంగ్య వచనాలు బోర్డుమీద వ్రాశారంట. ఆ అమ్మాయి క్లాసులోకి రాగానే అది చదివి ఏడుస్తూ ఇంటికి వెళ్ళిందంట. కాసేపటికి వాళ్ళ నాయన కారులో వచ్చి ప్రిన్సిపాల్‌ని, ఇంకా కొంతమంది సీనియర్ లెక్చరర్స్‌ని తిట్టి వారికి వార్నింగ్ ఇచ్చి వెళ్ళాడంట అన్నాడు.

సుబ్బారెడ్డి ముఖం ఎర్రగా మారింది. “ప్రెసిడెంటుగారి కూతురైతే ఎవరికి లెక్క. ఇప్పటికి రెండుసార్లు ఇలానే బోర్డుమీద అమ్మాయిల మీద వ్రాశారు. అప్పుడు వారు పట్టించుకోలేదు. ఇప్పుడు ఎందుకు పట్టించుకుంటారు. కాలేజిలో చదివే వారందరు సమానమే కదా!” అన్నాడు. పిల్లలందరూ వింటున్నారు.

మరుసటిరోజు సుబ్బారెడ్డి వ్యాఖ్య ప్రిన్సిపాల్ వద్దకు చేరింది. క్లాసు జరుగుతుంటే ప్రిన్సిపాల్ రూంకి సుబ్బారెడ్డిని, నన్ను రమ్మని కబురు వచ్చింది – వెళ్ళాము.

క్లాసు బ్లాక్ బోర్డుమీద వ్రాసింది ఎవరు? అన్నాడు. ఆయన చాలా మెతక మనిషి. బోర్డు ప్రెసిడెంటు ఇచ్చిన వార్నింగ్‌తో ఆయన మతి చెలించింది.

మమ్మల్ని అడుగుతున్నారేంటి? అన్నాడు సుబ్బారెడ్డి.

మాకు రిపోర్టు వచ్చింది. నిన్న నీవు క్లాసులో మాట్లాడిన విషయం అన్నాడు.

మేము వ్రాయలేదు సార్! మేమొచ్చే సరికి క్లాసులో పిల్లల వలన తెలుసుకున్నాము అన్నాడు.

ఏది ఏమైనా మీరిద్దరు ఒంటరిగా కాలేజిలో ఎవరికి కనబడలేదు. ఇద్దరు కలిసే ఉంటారు కాబట్టి మీ

ఇద్దరి మీద మాకు వచ్చిన ఫిర్యాదు ప్రకారం మీరు ఈ విషయం తేల్చాలి. రెండు రోజులు గడువు ఇస్తున్నాను. మీరు వెళ్ళండి అన్నాడు. రెండు రోజుల తర్వాత మళ్ళీ ఆయన మమ్మల్ని పిలువలేదు. బోర్డు ప్రెసిడెంటుకి ఆమె కుమార్తె మీద వ్రాసిన వారిని శిక్షించామని రిపోర్టు పంపించారు. అంతటితో ఆ కథ ఆగిపోయినా కాలేజిలో మమ్మల్ని ప్రత్యేకముగా ధైర్యవంతులుగా చూడసాగారు.

కాలేజిలో ప్రతి విషయంలో ప్రతి ప్రోగ్రామ్‌లోను మేము పాత్ర తీసుకొనేవారము. కాలేజి మూడు సంవత్సరాల లోను మూడు ప్రధాన నాటకాలలో మంచి పాత్రలు పోషించాను. మేమిద్దరం ఫిలాసఫి స్టూడెంట్సుము. మూడు పేపర్లకు ముగ్గురు లెక్చరర్సు ఉన్నారు. ఫారిన్ ఫిలాసఫ్ చెప్పడానికి వచ్చే నారాయణ మాస్టరుకి నేనంటే చాలా వ్యతిరేకము. క్రైస్తవ మతము విషయం ఆయన పాఠం చెప్పేటప్పుడు చాలా వ్యతిరేకముగా హేళనగా పాఠం చెప్పేవాడు. ఈ నేపధ్యంలో ఆయనతో రెండుసార్లు వాగ్వివాదాలు మాకు జరిగాయి. మూడవ సంవత్సరం చివరిలో మా ఫిలాసఫీ ప్రశ్నా పత్రాలు నారాయణ మాస్టరు వద్దకే ఈ సంవత్సరం వస్తాయని తెలిసింది. చివరిగా ఆయనతో ఒక వాదం జరిగినపుడు నువ్వు బి.ఎ. డిగ్రీ తీసుకోలేవు అన్నాడు. సరే చూద్దాం అన్నాను.

బి.ఎ. పరీక్షలు అయిపోయినపుడు నేను ఫెయిలయ్యాను. అది ముందుగా తెలిసినదే కదా! మార్కులిస్టు వచ్చినపుడు హిస్టరీలో 152, ఎకనామిక్స్‌లో 160 ఫిలాసఫీలో 119 మార్కులు వచ్చాయి. నూట ఇరవై మార్కులు రావాలి. ఆ మార్కులిస్టు తీసుకొని నారాయణ రావు ఇంటికి వెళ్ళాను. మార్కులిస్టు ఆయనకు చూపించాను. నాకు కావాలని ఒక్కమార్కు తక్కువవేసి ఫెయిల్ చేశావు. నేను రికౌంట్‌కి పెట్టవచ్చు కాని పెట్టను. అక్టోబరులో జరిగే పరీక్షలో పాసవుతాను. అప్పుడు నాకొచ్చిన మార్కులు చూసినవారికి నువ్వు ఎంత తక్కువ వాడివో అర్ధమవుతుంది అని చెప్పి అక్టోబర్‌లో పరీక్ష వ్రాశాను. 170 మార్కులతో ఫిలాసఫీలో పాసయ్యాను.

సుబ్బారెడ్డి బి.ఎ. పరీక్షలు వ్రాసిన తర్వాత మార్చిలో పాసయ్యాడు. నేను అక్టోబరులో పాసయ్యాను. అందరికి డిశెంబరులో కాన్వోకేషన్ విశాఖలో జరిగింది. ఒంగోలు కాలేజిలో ఫస్టు డిగ్రీ తీసుకొనిన పదిహేడు మందిలో నేను ఒకడిని.

✦ ✦ ✦

హైస్కూలులో యస్.యస్.యల్.సి. చదువుతున్నప్పుడు వాళ్ళ నాయన సామర్లకోటనుండి ఒంగోలుకు బదిలీ అయ్యారు. మెడికల్ అప్లైయన్సు కంపెనీ రెప్రెజెంట్‌గా ఆంధ్రా అంతా తిరుగుతుండేవాడు. కాని ఇప్పుడు గుంటూరు జిల్లాకు మేనేజరుగా వచ్చారు. ఆయన క్రింద ఇద్దరు రెప్రెజెంటెంట్స్‌ను ఉంచారు. ఆయన బావగారు ఒంగోలులో మిషన్ ఫీల్డులో స్కూల్స్ తరపున ఆఫీసరు అని తెలిసింది. కాని ఆయనను నేను చూడలేదు.

హైస్కూలులోని నా క్లస్‌మేట్ అమ్మాయి గుంటూరులో బి.యస్సీ. చదువుతున్నదని విన్నాను. వాళ్ళు క్రైస్తవులే కాని పెద్ద కులస్తులు. మేము పెద్ద కులమునకు చెందిన క్రైస్తవులము అనే భావన వారిలో పూర్తిగా ఉన్నది. అది వాళ్ళ ప్రత్యేక అర్హతగా భావిస్తారు. పద్మారావుగారు మా నాన్న తరచుగా కలుసుకొంటుండేవారు. పద్మారావుగారింట్లో ఓ రోజు ప్రార్ధన కూడికకు మా కుటుంబము అంతా వెళ్ళాము. ప్రార్ధన అయిపోయిన తర్వాత ప్రతి నెల ఆఖరి శనివారం వారింట్లో ప్రార్ధన కూడిక నడపాలని నిశ్చయమైంది. అలాగ శీల వారింటితో దగ్గర సంబంధాలు ఏర్పడ్డాయి. ఏదైనా అవసరమైన విషయం వస్తే నన్ను వారింటికి పిలిచేవారు. అలా మొదలైన సంబంధం అంకుల్, ఆంటీ అని పిలిచేవరకు ఎదిగింది. అందువలన ఇంట్లో కరెంటు ఫ్యూజ్‌పోయినా నన్ను పిలిచేవారు. శీలకి నాకు ఉన్న దూరం బాగా తగ్గిపోయింది. ఒకరిని ఒకరం ప్రేమించుకొంటున్నాము అని నిశ్చయించుకున్నాము. ప్రేమ విఫలమైన బాధకంటే ప్రేమ ఫలించినప్పుడే హృదయం భరించలేని బాధను అనుభవిస్తుందని తెలుసుకున్నాము. శీల లేని ప్రదేశం, శీల లేని శబ్దం, ఏదీ లేదనిపించింది. ఎప్పుడు కలుసుకొని మాట్లాడుకుంటున్నా, ప్రేమలేఖలలోని మాధుర్యాన్ని చూడాలని ఉత్తరాలు వ్రాసుకొని స్వయముగా

ఒకరికొకరము అందించుకొనేవారము. అవి చదువుకొని పరవశించే వారము. సెల్ఫ్ ఫోటో తీసే ఫ్లెక్సి కెమెరాలో ఓ రోజు నేను శీల మిద్దెమీద ఫోటో కలిసి తీసుకున్నాము. అప్పుడు నేను ఫైనల్ బి.ఎ. చదువుతున్నాను. రోజు సాయంకాలం టైపు నేర్చుకోవడానికి వెళ్తుండేవాడిని. ఒకరోజు నా పర్సు ఎక్కడో పడిపోయింది. దాంట్లో మా ఫోటో కూడా ఉంది. రెండు రోజుల తర్వాత ఒకడు శీల క్లాసుకు వచ్చి అందరి ముందు ఆ ఫోటోని ఆ అమ్మాయికి ఇచ్చి వెళ్ళాడు. మేమిద్దరం కలసి తీసికొనిన ఫోటో అది. అప్పుడు హైస్కూలులో అందరికి మా ప్రేమ తెలిసిపోయింది. ఆ ఫోటో శీలకు చేరింది కాబట్టి శీల ఏమి భయపడలేదు. శీల తండ్రికి కాని మరెవరికి ఈ సంగతులు తెలియవు.

హైస్కూలు ఫైనల్ పరీక్షల సమయము దగ్గర పడుతుంది. బి.ఎ.లో మా పరీక్షలు ముగిశాయి. ఓ రోజు శీల ఇంటికి వెళ్దామని బయటనుండి చూశాను. నా క్లాస్‌మేట్ 'ఆ అమ్మాయి' శీలతో మాట్లాడడం కనిపించింది. మరలా ప్రక్కనుండి చూశాను. ఆ అమ్మాయి చాలా సీరియస్‌గా మాట్లాడుతున్నది. శీల ముఖం మాడిపోయి ఉన్నది. ఇప్పుడు లోనికి వెళ్ళడం ఇష్టంలేక వెనక్కి వచ్చి అరగంట ఆగి మరలా వెళ్ళాను. ఇంకా వాళ్ళిద్దరు అక్కడే నిలబడి ఉన్నారు. ఆ అమ్మాయి శీలతో మాట్లాడుతూనే ఉన్నది. ఆ అమ్మాయి గుంటూరు నుండి పరీక్షలు అయిన తర్వాత ఇంటికి వచ్చింది. శీలతో ఇంతసేపు ఏమి మాట్లాడుతున్నదో అర్థం అయింది. శీల నన్ను ప్రేమిస్తున్న సంగతి శీలకంటే వయస్సులో పెద్దదానిగా, బంధువుగా ఖండిస్తున్నదని అర్థమయింది దాదాపు గంటసేపు శీలతో మాట్లాడి వెళ్ళిపోయింది.

అంతే! ఆ రోజునుండి శీల నా వైపు చూడడం మానివేసింది. ఒంటరిగా నేను మాట్లాడడానికి వీలు లేకుండా ప్రయత్నించినది. శీల ఎందుకు ఈ విధముగా ప్రవర్తించుచున్నదో తెలియలేదు. ఎంత ప్రయత్నించినా ఈ చిక్కుముడి విడిపోవడంలేదు. ఆ అమ్మాయి శీలకు ఏదో చెప్పింది. శీల మనస్సును పూర్తిగా విరిచింది. సంగతి ఏమిటి తెలిస్తే సముదాయించవచ్చును. పిచ్చిపట్టినట్లుగా అయిపోయాను. రోజులు గడిచి పోతున్నాయి. ఎండాకాలం సెలవలు ఇస్తాను. శీల వాళ్ళ అమ్మమ్మ గారి ఊరికి చాలాదూరం వెళ్తుంది. ఈ లోపల ఏదో చెయ్యాలి. కూర్చుని – చాలా పెద్ద ఉత్తరం వ్రాశాను. కాని ఆ ఉత్తరం ఎలా శీలకి ఇవ్వాలో అర్థం కాలేదు. దాదాపు వారం రోజులు ఉత్తరం జేబీలో పెట్టుకొని ఇవ్వడానికి ప్రయత్నించాను. ట్రైన్ ఎక్కేటప్పుడు అయినా ఇవ్వగలనా అని ఆరాటపడ్డాను. ఆ రాత్రి కుళాయిలో నీళ్ళు రాలేదు. శీల తండ్రి వీధి చివరిలో ఉన్న బావి వద్ద నీళ్లు తోడుతుంటే శీల, వాళ్ళ తమ్ముడు తోడు వస్తుండగా బిందెతో నీళ్ళు తీసుకొని వస్తుంది. నీళ్ళు ఇంట్లో పోసి బావి వైపుగా వెళ్ళేటప్పుడు ఆ ఉత్తరాన్ని శీలకి ఇవ్వబోతే తీసుకోలేదు. నేను బిందెలో వేశాను.

రాత్రి పదిగంటలకు పద్మారావుగారు నేను శీలా వాళ్ళ చెల్లెలు స్టేషన్‌కి వెళ్ళాము. ట్రైన్‌కి ఇంకా అరగంట టైము ఉన్నది. ప్లాట్‌ఫారం మీద మేము నిలుచున్నాము. పద్మారావుగారి ఎటో వెళ్ళిపోయారు. శీల నా వైపు చూడ కుండా అటు తిరిగి నిలుచుంది. ట్రైన్ వస్తుంటే అప్పుడు పద్మారావుగారు వచ్చారు. ట్రైన్‌లో వెళ్ళిపోయారు. ఆయన మూడు రోజులకు తిరిగివస్తారు. కనుక నన్ను వారింట్లో పండుకోమన్నారు. ఉదయాన్నే తొమ్మిది గంటలకు వారింటికి వెళ్ళాను. తలుపు దగ్గరగా వేసి ఉన్నది. పద్మారావు గారి భార్య కిటికీ ప్రక్కన కూర్చుని నేను శీల బిందెలో వేసిన ఉత్తరాన్ని చదువుతున్నది. తలుపు సందులో నుండి మరలా పరీక్షగా చూసి ఆ ఉత్తరం నేను శీలకి వ్రాసిందే అని నిర్ధారణ అయిన తర్వాత నివ్వెరపోయాను. శీల బిందెలో వేసిన ఉత్తరం ఆమె తండ్రికి ఎలా చిక్కింది? ఆ రాత్రి పద్మారావు గారింట్లో ప్రార్థన కనుక మేము అక్కడికి వస్తాము. నేను రాను కనుక శీల సంగతి మా తల్లిదండ్రులకు చెబుతారు అని నిశ్చయించుకున్నాను. నేను అనుకొన్నట్లు గానే ఆ రాత్రి మా తల్లిదండ్రులతో సంగతి చెప్పారు. ఉదయాన్నే మా నాన్న నన్ను అడిగాడు. ఔనని చెప్పాను. ఇక పద్మారావు గారింటితో నాకు సంబంధం తెగిపోయింది. రెండు నెలల తర్వాత శీల వాళ్ళ చెల్లి ఒంగోలు వచ్చారు. వారు వచ్చేటప్పటికి మా ఇంటికి దూరంగా ఇల్లు మారారు.

# మతమార్పిడి వాస్తవమా?

3

గుండాబత్తిని, విశాఖ

హిందూ మతము అనబడేది - ఒక మతము కానపుడు, మతమనేదే లేనపుడు - మతమార్పిడి అనేది ఎలా జరుగుతుంది? మతమార్పిడి అనే అభియోగము - పూర్తిగా అవాస్తవము. క్రైస్తవులపైన ఇదొక కల్పిత నేరము.

లేనిదానిని ఉన్నట్లుగా భ్రమపడి, కానిదానికొరకు - కక్షలు, కార్పణ్యాలు పెంచుకొని, సాటి మానవులను, చంపడము, కొట్టడం, విచారకరమైన పరిణామం. మతము పేరున కోపోద్రేకులైయున్న నా తోటి హిందూ సోదరుల మనసుల్లో - శాంతి, సుహృద్భావము దేవుడు కలిగించాలని - నిండు మనసుతో ఆ భగవంతుని వేడుకొనుచున్నాను! ఆమేన్!

## 3. బాప్తీస్మము మతమార్పిడి కాదా?

క్రైస్తవ సంఘంలో బాప్తీస్మము అనునొక సంస్కారముంది. దానిని హిందువులు - మతమార్పిడి కార్యక్రమము అని అనుకొంటారు. అది పూర్తిగా పొరపాటు తలంపు.

బాప్తీస్మమును గూర్చి యేసుప్రభువు శిష్యుడైన పేతురు చెప్పిన మాటను యధాతథంగా చూడండి.

పేతురు ఇట్లనెను - మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము, ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరము పొందుదురు. అపో.కా. 2:38

అదే మాటను ఇంగ్లీషులో కూడ చదువుదాము :

Then Peter said to them : Repent and be baptized every one of you in the name of jesus Christ for the reminission of sins and you shall recieve the gift of the Holy Spirit.

ఒక వ్యక్తి తన పాప జీవితము విషయమై - తప్పుని తెలుసుకొని, ఇంతవరకు చేసిన దుర్మార్గ క్రియల విషయమై మనస్సులో నొచ్చుకొని, ఇక అలాంటి జీవితము జీవించనని హృదయములో తీర్మానించుకొని, తన పాపక్షమాపణ కొరకు బాప్తీస్మము పొందాలి. ఇందులో మతి మార్పిడి ఉందా లేక మతమార్పిడి ఉందా? ఈవిధంగా పరివర్తన చెందినవారు - సమాజమునకుగాని, ప్రభుత్వానికి గాని నమ్మకస్థులుగా ఉంటారే తప్ప, హానికరంగా ఉండరుగదా!

కావున మీరు స్పష్టంగా - తెలుసుకొనవలసిన దేమనగా బాప్తీస్మము అనెడి సంస్కారము - మతమార్పిడికి సంబంధించినది కాదు. మతమార్పిడి యను కార్యక్రమమే క్రైస్తవ సంఘానికి లేదు. ఉందని క్రైస్తవులు చెప్పినా అది తప్పే.

ఇకపోతే - కన్వర్షన్ అనే మాటను వాడుతుంటారు. దీనిని గూర్చి బైబిలు గ్రంథములో ఏముందో చూడండి.

Repent you therefore, and be converted, that your sins may be blotted out, when the times of refreshing shall come from the presence of the Lord.

దేవుని సముఖము నుండి - ప్రశాంతమైన సమయాలు వచ్చేసరికి, మీ పాపములు తుడిచివేయబడి ఉండునట్లునూ, మీరు మీ పాప జీవితమును విడిచి పెట్టుకొని, మార్పుచెంది యుండుడి.

(స్వేచ్ఛానువాదం) అ.కా. 3:19

ఈ మాటలో ఎక్కడైనా - మతమార్పిడికి సంబంధించిన తాత్పర్యము ధ్వనిస్తుందా? లేదు. ఇక్కడున్న లోతైన భావాన్ని వివరించాలనుకొంటున్నాను.

యేసుప్రభువు రెండవసారి ఈ లోకానికి వస్తారు. ఆయన వచ్చి - ఏ కీడు, ఏ హాని, ఏ పాపము లేని రాజ్యమును స్థాపిస్తారు. ఇప్పటివరకు జరిగిన మానవ పరిపాలనలలో - మానవులు ఎంతో నలిగిపోయారు. ఈ అవకతవకలన్నిటిని యేసుప్రభువు - రీఫ్రెష్ చేస్తారు.

ఆదాము పాపము చేయకమునుపు ఫ్రెష్ టైమ్స్ ఉండేవి. మానవులలోనికి పాపము ప్రవేశించినది లగాయత్తు - జీవితాలు చిందరవందరగా - గందరగోళంగా మారిపోయాయి. యేసుప్రభువు రెండవసారి వచ్చినపుడు

వీటన్నిటిని సరిచేసి రీఫ్రెష్ చేస్తారు. రాబోవునట్టి ఆ కాలములనే రీఫ్రెషింగ్ టైమ్స్ అన్నారు.

ఆ సమయము వచ్చేసరికి – అనగా యేసుక్రీస్తు ప్రభువు రెండవసారి వచ్చేసరికి – ఆయన స్థాపించబోయే రాజ్యములో మీరు ఉండాలంటే – మీ పాపములు తుడిచివేయబడి ఉండాలి. అందుకే ఇప్పటినుండే పశ్చాత్తాపపడి పాపులుగా ఉన్నవారు పరిశుద్ధులుగా మార్పు చెందండి లేక కన్వర్ట్ అవండి అని దాని అర్ధము.

ఇప్పుడు యేసుప్రభువు స్వయంగా చెప్పినమాట ఒకదానిని చదవండి. నేను చెప్పిన భాష్యం సరిపోతుందో లేదో చూడండి.

మీరు మార్పునొంది చిన్నపిల్లలవంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మత్తయి 18:3

పై మాటకు ఇంగ్లీషు అనువాదం :

And Jesus called a little child to him and set him in the midst of them and said : verily I say to you, Expect you be converted and become as little children, you shall not enter into the kingdom of Heaven.

పెద్దవారిని చిన్నపిల్లల వలె కన్వర్ట్ కమ్మనియు, పాపులను పరిశుద్ధులుగా కన్వర్ట్ కమ్మనియు – యేసుప్రభువు బోధ. అంతేకాని, ఒక మతమునుండి మరొక మతములోనికి కన్వర్ట్ కమ్మని చెప్పలేదు.

మతమార్పిడి కొరకు ప్రాకులాడే యూదామత నాయకులను యేసుప్రభువు ఖండించారు :

అయ్యో! వేషధారులైన శాస్త్రులారా! పరిసయ్యులారా! ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసిపుడు అతనిని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు. మత్తయి 23:15

తమ మతమును యేసుక్రీస్తు పాడుచేస్తున్నారని యూదా మత పెద్దలు తలంచారు. వారి తలంపులను ఆయన ఖండించారు.

ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. మత్తయి 5:17

ఒక సత్యము ఏమిటంటే – ఎక్కడ ఒక మంచి ఉత్పత్తి అవుతుందో – అక్కడ దానికి మరొక నకిలీ సరుకు ఉత్పత్తి చేయబడుతుంది.

ఇందుకుగాను యేసుప్రభువు ఒక ఉపమానం చెప్పారు. ఒకడు ఒక పొలము సాగు చేసుకొని, గోధుమలు చల్లుకొన్నాడట. అర్ధరాత్రిలో గిట్టనివాడు ఆ పొలములో గురుగులు చల్లిపోయాడు. విత్తనాలు మొలకలు వచ్చేసరికి – గోధుమలతోపాటు గురుగులుకూడ మొలకెత్తినవి. ఆ పొలముగల యజమానియొక్క పనివాళ్ళు యజమానితో – అయ్యా! తమరు సెలవిస్తే – గురుగు మొక్కలను పెరికేస్తాము అన్నారు. అప్పుడు ఆ యజమాని ఏమన్నాడంటే – ఇప్పుడు మీరు ఈ ఉద్రేకముతో పొలములోకి దిగితే – మీ తొందరపాటు చర్య వలన – గురుగులతో పాటు గోధుమలను కూడ పెరికేస్తారు. కావున కోతకాలము వరకు ఆగండి. అప్పుడు ముందుగా గురుగులను ఏరి కాల్చేద్దాము. తదుపరి గోధుమలను కొట్లలో వేసుకుందాము అన్నాడు. (మత్తయి 13:24-30)

ఈ ఉపమానం – యేసుప్రభువు స్థాపించిన సంఘమునకు సంబంధించిన వ్యవహారము. ఆయన మంచి వ్యవస్థనే స్థాపించారు. సాతానుడు డూప్లికేట్ వాళ్ళను అందులో ప్రవేశపెట్టాడు.

యేసుప్రభువు రెండవసారి వచ్చేవరకు ఆగితే – డూప్లికేట్, నకిలీ, డూబ్ కేడర్‌ను ఆయనే శిక్షిస్తారు. ఈలోగా – ఇండియాలో సంఘపరివార్ ప్రజలు అంతవరకు ఆగలేక పొలములోకి దిగి – గురుగులను లాగేద్దామనుకుంటే – గోధుమలను తొక్కెయ్యకుండా లాగి వేయకుండా చూడండి!! గ్రహం స్టెయిన్స్ లాంటి వాళ్ళను చంపితే, గోధుమలను తొక్కివేయడమే అవుతుంది!!

యేసుప్రభువు సాగుచేసిన గోధుమ పంటయనే భక్తి చాలా మంచిది. మన దేశానికి ఆశీర్వాదమే!! మీరు గూడ మంచి చెడు ఆలోచించుకొని – మీకు ఇష్టమైతే – ఆ గోధుమ పంటలోకి రండి!!

# సత్యాన్వేషణ

**(రెవ. డా.యమ్.యస్. శాంతవర్ధన్ గారి సాక్ష్యము నుండి)**

యం.ఎ. చదవడానికి నేను తిరుపతి వెళ్ళిన తర్వాత నాకు చెప్పలేనంత స్వేచ్ఛ లభించింది. అనంతపురం లో ఉన్నంతవరకు మా తల్లిదండ్రులు నన్ను ఎన్నో బంధకాలలో పెట్టడానికి ప్రయత్నించేవారు. నాకా రోజుల లోనే ఎన్నో తలాంతులు ఉండేవి. అవి పూర్తిగా ప్రకాశించ డానికి నా తల్లిదండ్రులు దోహదము చేయలేదేమో అనిపిస్తుంది. ఎప్పుడూ ఇతరుల పాపస్థితిని ఎత్తి చూపుతూ నీతి కార్యక్రమాలన్ని కట్టిపెట్టి చదువు మీద దృష్టి కేంద్రీకరించి, కలెక్టరు కావాలని మా నాన్నగారు చెప్పేటప్పుడు ఆవేశముతో తిరుగుబాటు ధోరణిలో లోలోపలే దహించుకొని పోయేవాడిని.

ఆకాలంలో కాబూలివాలా దగ్గర అప్పులు చేసి మా తండ్రిగారు నన్ను తిరుపతిలో పి.జి. కోర్సు చెయ్యడానికి పంపించారు. అక్కడ ఏ మాత్రం అదుపులేని శారీరక జీవితాన్ని జీవించాను. అయితే అక్కడే అప్పుడే దేవుడు నన్ను పట్టుకోవడం ఆశ్చర్యకరమైన విషయం. తీవ్రవాదులైన దిగంబర కవులను మా హాస్టల్‌కు ఆహ్వానించాను. సమసమాజ నిర్మాణంలో పాలిభాగస్తులై పోరాటం సాగించ డానికి చదువు సంధ్యలు కూడ త్యజించి ఉద్యమములో చేరాలని వారు ఉద్బోధించారు. ఆ సభకు అధ్యక్షత వహించడానికి ఎవరూ సాహసించలేకపోయారు. నేనే అధ్యక్షత వహించాను. నిరంతరము గృహములో ఆర్థిక లేమిని అనుభవిస్తూ వచ్చిన నేను కుబేరులంధరిని కూల్చి సమసమాజాన్ని నిర్మించడం సబబేనని నమ్మాను. ఒకవేళ నేను ఆ ఉద్యమంలో దూకి ఉండేవాడినేమో కాని ఆ రాత్రే జరిగిన సంఘటన నా జీవితాన్నే మార్చి వేసింది.

ఆ రాత్రి దేవుడు నాతో మాట్లాడడం ప్రారంభించాడు. దేవుడు 21 మార్గాల ద్వారా మనుష్యులతో మాట్లాడుతాడని దేవుని వాక్యం ద్వారా నేను ఇప్పుడు గ్రహించాను. అప్పుడు అందులో ఒకమార్గం ద్వారా ప్రభువు నాతో మాట్లాడాడు. అంటే అంతరంగ స్వరం ద్వారా దేవుడు నాతో మాట్లాడాడు. ఆ సభ జరిగిన రాత్రంతా దేవుని నుండి నాకు రెండేరెండు మాటలు వినబడి నన్ను లోతైన పశ్చాత్తాపములోనికి నడిపించాయి. ప్రభువు నాతో 'ఐ లవ్ యువ్' నేను నిన్ను ప్రేమిస్తున్నాను. 'ఐ నీడ్ యు' నువ్వు నాకు అవసరము. అనే మాటలు నాకు పదే పదే వినిపించడం ప్రారంభించాయి. అంతే ఆ రాత్రంతా ఏడుస్తూ నా పాపాలను ప్రభువు సన్నిధిలో ఒప్పుకోవడం ప్రారంభించాను. తెలతెల వారుచుండగా నా హృదయాన్ని ప్రభువుకు సమర్పించాను. యాకోబువలె రాత్రంతా ప్రార్థనలో ప్రభువుతో పెనుగులాడాను. తుదకు ప్రభువే జయించాడు.

ఉదయమవగానే నా ప్రక్కరూంలో ఉన్న మెడికో ఆనందరావు నా దగ్గరకు వచ్చి ఎందుకు రాత్రంతా ఏడుస్తున్నావు? ఆరోగ్యము సరిగాలేదా? మీ వాళ్ళకి ఎవరికైనా ఏమైనా అయినదని వార్త వచ్చిందా? అని ప్రశ్నించాడు. నేను యేసుప్రభువును అంగీకరించానని చెప్పడానికి బహుగా సిగ్గుపడి ఏమీలేదని బదులిచ్చాను. డాక్టరు ఆనందరావుగారు బీహారులోని నేపాల్ బార్డరులోగల ఒక పెద్ద మిషన్ హాస్పిటల్‌కు సూపరింటెండెంటుగా ఉన్నారు. ఆయన భార్య కూడా డాక్టరే. ఆమెది గుంటూరు. ఆయనది కర్నూలు జిల్లా.

ప్రభుని అంగీకరించిన తర్వాత నాకు వాక్యముపై విపరీతమైన ఆశకలగటం ప్రారంభమైంది. ఎవరికి తెలియ కుండా చిన్న బైబిలు ఉంచుకొని సాయంకాలమవగానే హాస్టల్‌కు ఒక మైలు దూరములోనున్న మామిడితోటలోనికి స్మశానములోపడివెళ్ళి చీకటి పడేవరకు బైబిలు పఠనముతోను ప్రార్థనలోను గడిపేవాడిని. తిరిగి చీకటిలో హాస్టల్‌కు వచ్చేటప్పుడు ఆదారిలో కాలిన శవాలు ఎముకలు నానా భీభత్సముగా ఉండేవి. కాని నేను ప్రార్థించడం ఎవరికి తెలియకూడదని అపేక్షించేవాడిని.

నేను యూనివర్సిటీలో స్టూడెంట్స్ ఛైర్మెన్‌గా ఉండేవాడిని. ఒకసారి మా ప్రొఫెసర్‌గారు వెంకటేశ్వర

స్వామి ఫోటోకి ఉంచడానికి పూజనిమిత్తం బోటనీ డిపార్టుమెంటు తోటకి వెళ్ళి పూలు తీసుకొనిరమ్మన్నాడు. ఆయన నన్ను హిందూ అనుకున్నాడు. తన రూంలో నిలువెత్తు వెంకటేశ్వరుని పద్మావతి దేవతావిగ్రహాల ఫోటోలు తగిలించి ప్రతిరోజు డిపార్టుమెంటుకు రాగానే పూజ చేసేవాడు. కాని ఆయన ఆనతి తలదాల్చకుంటే పరీక్షలలో పాసయ్యేదెలా? ఇప్పుడు క్రీస్తును అంగీకరించిన బిడ్డగా విగ్రహారాధనలో సాయపడతానేమోనని అనిపించింది. నేను బయటకు వెళ్ళగానే లేడీ రిప్రజెంటేటివ్ కృష్ణవేణిరెడ్డి కనిపించింది. నేను తప్పించుకున్నాను. కాని చివరకు దేవుడు ఆ ప్రొఫెసర్ గారికి సువార్తను అందించే కృప దయచేశాడు.

నేను ఏ చర్చిలో కూడ, వారి బోధకు ప్రభావితుడనై రక్షణ పొందలేదు. యేసుప్రభువు తానే నాతో మాట్లాడినందున రక్షణలోనికి నడిపించబడ్డాను లేకుంటే, ఒక సంఘములో రక్షణపొందితే ఆ సంఘ సిద్ధాంతమే ఫైనల్ అని నమ్మి గుడ్డిగా ఆ సిద్ధాంత చట్రములోనే ఇరుక్కుపోయి ఉండేవాడినేమో అయితే ఇప్పుడు ఆ మామిడితోటలో ప్రభువు నాకు బోధించడం ప్రారంభించాడు.

మోకరించి బైబిలు తెరచి చదువుచుండగా దేవుడే అనేక సత్యాలను బోధించేవాడు ఆయనే స్వయముగా పరలోకము నుండి దిగి వచ్చి నాకు బోధించేవాడు. ఏవైనా సందేహాలు కలిగితే ఆయనతో మాట్లాడేవాడిని. ప్రభువే ఆ సందేహాలు తీర్చేవాడు. ఎవరో కొత్తగా రక్షించబడిన విశ్వాసుల బైబిలు చదవడము యోహాను సువార్తతో ప్రారంభిస్తే మంచిదని చెప్పారు. కాబట్టి నేను యోహాను సువార్తతో నా బైబిలు అధ్యయనం ప్రారంభించాను. యోహాను సువార్త 3వ అధ్యాయం 23వ వచనము వచ్చేసరికి దేవుడు నన్ను ముంచడము బాప్తీస్మము తీసుకోన్నాడు. అలా తీసుకోవాలని అంతకుముందు ఎంతమంది బోధకులు బోధించినా నేను ఎదిరించేవాడిని బాప్తీస్మం ఒకటో రెండోసార్లు కాదు. చిన్నప్పుడే నేను శిశువునై యుండగానే నాకు చిలకరింపు బాప్తీస్మము ఇచ్చారు కదా? తర్వాత కన్ఫర్మేషన్ క్లాసులలో బిషప్ గారిచేత అభిషేకింపబడినాను కదా? అని మొండిగా వాదించేవాడిని. అయితే ప్రభువు ఇక్కడ నాతో అద్భుతముగా మాట్లాడి నన్ను ముంచడం బాప్తీస్మమునకు ఒప్పించాడు.

యోర్దాను నది ఒకచోట అరకాలిలోతు మట్టుకే ఉంటుంది. కొన్నిచోట్ల జోర్దాను మీదుగా పారి ఆ నది మోకాళ్ళ లోతు ఉంటుంది. ఇశ్రాయేలు దేశంలో పారేటప్పటికి ఆ నది కొన్ని చోట్ల బహులోతుగా ఉంటుంది. యోహాను భక్తుడయితే 'సలీము' దగ్గరనున్న ఐనోను అను స్థలమున నీళ్ళు విస్తారముగా ఉండబట్టే ఆ స్థలము ఎన్నుకొని అక్కడ బాప్తీస్మము ఇస్తూ వచ్చాడు. చిలకరింపు అయితే ఒక పాత్రలో నీళ్ళు తీసుకొని వచ్చి గట్టునే తలమీద జల్లితే సరిపోతుంది. కదా! లోతైన స్థలము ఎందుకు ఎన్నుకున్నాడు? కొలస్సి రెండు పన్నెండును బట్టి బాప్తీస్మము అంటే యేసుప్రభువుతో కూడ పాతిపెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేపబడిన అనుభవము. చనిపోయినవారిని మనం ఎలా పాతిపెట్తాము. గుంట వెలుపలే కొంత ఇసుక వేసి ఊరుకుంటామా? కాదు శవాన్ని గోతి లోనికి దించి అది కనబడకుండా పాతిపెట్తాము. అలాగే రక్షణపొందిన వ్యక్తి సాక్ష్యార్థముగా నీళ్ళలో పూర్తిగా ముంచబడాలి. క్రీస్తు సమాధిలో నుండి బయటకు వచ్చిన రీతిగా వెంటనే నీళ్ళలో నుండి లేపబడతాము. ఇదే నిజమైన బాప్తీస్మము. ఈ రీతిగా దేవుడు బాప్తీస్మమును గురించి తేటగా మాట్లాడాడు. కొన్ని సంఘాలలో రక్షణ లేకుండానే పిల్లలకు, యవ్వనదశ రాగానే ముంచడం ఇప్పిస్తుంటారు. మారు మనస్సులేని ముంచడం బాప్తీస్మము స్నానముతో సమానము. మారుమనస్సును పొంది ఇటువంటి బాప్తీస్మము పొందినప్పుడు దేవుడు మనకు పరిశుద్ధాత్మ వరాన్ని అనుగ్రహిస్తాడు. అని అపోస్తలుల కార్యము రెండు ముప్పయి ఏడవ వచనము నుండి ముప్పయి తొమ్మిదవ వచనము వరకు పేతురు స్పష్టంగా చెప్పాడు.

**ఫిబ్రవరి 7వ తేదీ**

**శాంతవర్ధన్‌గారి వివాహదినము**

## 14వ పేజి తరువాయిభాగం

తనను తాను ఉపేక్షించు కొనగలడు. అందువలన క్రీస్తుబోధలు బీదలకు అతి చేరువలో ఉన్నాయి అన్నాడు. కనుక యేసుప్రభువు చెప్పిన మాట మత్తయిగారి సువార్తలో మత్తయి 19:24 - ఇది కాక ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట కంటే సూది బెజ్జములో ఒంటె దూరుట సులభమని మీతో చెప్పుచున్నాను అనే మాట బీదలకు ఎంత సులువు. కనుక పరలోక రాజ్యము మీద నిజమైన ఆశ కలిగినవారు తమంతట తామే బీదరికం వాంచించాలి.

కాని దురదృష్టవశాత్తు గొప్పవారిగా పుట్టిన వారికి ఈవిషయం ఎంతో కష్టం కలిగిస్తుంది. బుద్ధుడు సఖ్యాముని - పుట్టుకతో రాజు తన కొలువులో గొప్ప రాజకుమార్తెల వంటి వారు కూర్చుని ఉన్నప్పుడు - ఇప్పుడు మీరు ఈ అందాలలో ఒకరిని ఎంచుకోవాలి అని అడిగాడు. అందుకు బుద్ధుడు - ఈ అందాల కంటే విలువైనవి నేను కోరుకున్నాను అన్నాడు. అదే బీదరికం - అని చెప్పిన కొద్దిరోజులలోనే తనకున్నదంతా వదిలి భిక్షావృత్తిలో దేశంలో తిరిగాడు.

నేడు క్రైస్తవ విశ్వాసము కొండ మీద ప్రసంగములో మిళితమైయున్నది. ముఖ్యముగా ఒక చెంప మీద కొట్టిన వానికి రెండవ చెంప చూపటం. ఈ భావనలో నిరాశా వాదము, అహింస ఇమిడివున్నాయని భావించేవాడు. "టాల్‌స్టాయ్ బైబిలు" అనేక రీతులుగా వెలువడింది. అంటే ముద్రణ అయి వచ్చింది. దానిలో ఎక్కువ భాగము యేసుప్రభువు బోధలు ఇమిడి ఉన్నాయి. క్రైస్తవుడనేవాడు శాంతికాముకుడై ఉండాలని చెప్పి ఆ సిద్ధాంతము ప్రచురము చేయుటద్వారా గవర్నమెంటు వేదాంత తిరుగుబాటు దారునిగా చేసింది.

నిజమైన క్రాస్తవుడు అంతరంగ సంతోషము కొరకు అంతరంగములో పది ఆజ్ఞలకు మూలమైనమాట - నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమించుము. దేవుని ప్రేమించుము అనే సిద్ధాంతాన్ని అనుభవములోనికి తెచ్చుకోవడానికి మార్గదర్శకులుగా చర్చి వైపు కాని ప్రభుత్వము వైపుగాని చూడకూడదు. తగాదాలు వాదనలు వచ్చినపుడు అహింసావాదాన్ని అంతరంగ బలము పొంది అహింసను ఆచరించుటకు యేసువైపు మాత్రమే చూడాలి అన్నాడు.

టాల్‌స్టాయ్ 1910లో వ్రాసిన "దేవుని వాక్యము నీలో ఉన్నది" అని వ్రాసిన ప్రతిని దక్షిణ ఆఫ్రికాలో నివశిస్తున్న మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధి చదివి ప్రభావితుడైనాడు. ఈ రోజు వరకు టాల్‌స్టాయ్ యొక్క అహింస సిద్ధాంతము ఇప్పటికి ఆచరణలో ఉన్నది. (దీని పూర్తి పాఠము ఇంగ్లీషు తర్జుమా రికిసోరీలో పొందవచ్చును.) పరిపాలకులు బీదలకు ఎప్పుడు బీదలే అని అతని నమ్మకం. తిరుగుబాటు ద్వారానే ఇది సాధించగలము.

వ్యక్తిగత ఆస్తులను అతను వ్యతిరేకించాడు. గాంధీగారు అతని సిద్ధాంతాలను నమ్మాడు. పిల్లలకొరకు మాత్రమే వివాహవ్యవస్థ అవసరం అన్నాడు. టాల్‌స్టాయ్‌లు అనే ఒక చిన్న సంఘము అతని శిష్యుడైన వాల్టా మాబ్ ద్వారా నడిపించబడినది (1884-1936) ఆ సంఘము టాల్‌స్టాయ్ భావాలను బోధించేది.

1871శతాబ్దాలలో టాల్‌స్టాయ్ కలిగి ఉన్న భావాలు కలిగిన మరికొందరివలెనే తన పేరు చెప్పకుండా ప్రభుత్వానికి వ్యతిరేకముగా ఆస్తి హక్కును ఎదుర్కొనే భావాలను యేసుక్రీస్తు బోధల ద్వారా చాటించారు. ఈ సందర్భములో చర్చిని ప్రభుత్వాన్ని చట్టాన్ని ఎదిరించాడు. ప్రభుత్వము అంటే మూర్ఖులచే నడుపబడి దుర్మార్గులచే కాపాడబడుతుంది అన్నాడు. బందిపోటులు అనబడినవారు ప్రభుత్వము కంటే చెడ్డవారు కారు అన్నాడు. ప్రస్తుతం చర్చిలోను ప్రభుత్వములోను ఉన్న స్కామ్‌లన్నీ ఇతర దేశాల మీద యుద్ధం కంటే ఘోరమైనవి అన్నాడు.

చైనాలో జరుగుతున్న బాక్సర్ తిరుగుబాటు విషయాలలో - బాక్స్ రష్యాలోను జర్మనీలోను ఇంకా మిగిలిన యూరప్ దేశాలలోను రాజ్యమేలుచున్నవారిని నిశితంగా విమర్శించేవాడు.

దేశంలో జరిగే లూటీలు రేప్‌లు హత్యలకు మూలకారణం రాజరికమే అని అన్నాడు. వాటిలో దాగివున్న క్రైస్తవత్వంను విమర్శించాడు. చైనాలోని కంఫ్యూజన్‌ను వేదాంతమును చదివాడు.

యాస్నాపోలీనాలో టాల్‌స్టాయ్ యొక్క టాల్‌స్టాయ్ మీద తీసిన సినిమా ఉన్నది.

తన ఆఖరి ఇరవై సంవత్సరాలలో టాల్‌స్టాయ్ వందల కొలది వ్యాసాలు వ్రాశాడు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెడుతూ తన క్రోపట్కక్ – పోదాన్ రచయితలు వ్రాసిన గ్రంథాలు చదువమని తన పుస్తకాలు చదివేవారికి సలహా యిచ్చేవాడు.

తన 1900వ ప్రచురణ అరాజరికములో ఇప్పుడున్న పరిస్థితులలో తిరుగుబాటుతనము ప్రభుత్వము కంటే దుర్మార్గమైనది కాదు తిరుగుబాటు తనమును అహింసతోను అంతరాత్మలో నిండుకొనిన ధైర్యముతో ఎదుర్కోవాలి అన్నాడు. తన భావాలను తప్పుగా అర్థంచేసుకుంటారేమోనన్న భయంతో గవర్నమెంటువారు నిషేదించిన కోపాట్కిన్ రచన "తిరుగుబాటుమాట" అనే పుస్తకము 1906లో రష్యాలో పీటర్సుబర్గులో ముద్రించ బడినదానిని మరికొన్ని తిరుగుబాటు పుస్తకాలను పంపిణీ చేసినందున 1908లో ప్రభుత్వముచే బహిష్కరించబడినాడు.

టాల్‌స్టాయ్ భారతదేశము బ్రిటీష్ వారి వలన పరిపాలనలో నుండి విముక్తి పొందాలంటే అహింసావాదమే సరియైన మార్గమని ఇండియాలోని ఒక హిందువునికి ఉత్తరం వ్రాశాడు. ఆ ఉత్తరం దక్షిణాఫ్రికాలో లాయరుగా పనిచేస్తున్న మోహన్‌దాస్ కరంచంద్ గాంధి గారి చేతిలోకి వచ్చింది. ఈ ఉత్తరం మీరే వ్రాశారని నిరూపించండి అని గాంధీ టాల్‌స్టాయ్‌కి లెటర్ వ్రాశాడు.

ఆవిధంగా మొదలైన టాల్‌స్టాయ్ – గాంధీగారి సహవాసం చాలా లోతుగా సాగింది. తర్వాత టాల్‌స్టాయ్ వ్రాసిన "దేవుని రాజ్యము నీలోనే ఉన్నది" అనే పుస్తకాన్ని చదివి అహింసా సిద్ధాంతాన్ని గాంధీ అలవరుచుకున్నారు. ఈ అహింసా సిద్ధాంతాన్ని నేను పొందినందుకు టాల్‌స్టాయ్‌కి నేనెంతో ఋణపడి ఉన్నానని గాంధీ తన ఆత్మకథలో వ్రాసుకున్నాడు. అహింసకైన గొప్ప అపోస్థలుడు టాల్‌స్టాయ్ అని నాటి శతాబ్ధంలో ప్రధముడు అన్నాడు గాంధీ. ఈ విధముగా వారిద్దరిమధ్య ఒక సంవత్సరము ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచినవి.

1909 అక్టోబరు నుండి నవంబరు 1910లో టాల్‌స్టాయ్ చనిపోయేటంత వరకు నడిచినవి. సౌత్ ఆఫ్రికాలోని తన రెండవ ఆశ్రమమునకు టాల్‌స్టాయ్ కాలనీ – అని పేరు పెట్టారు గాంధీ. అహింసావాదమే కాక వీరిద్దరు శాఖాహార భోజనము విషయంలో కూడా ఓ నిర్ణయానికి వచ్చారు. అంతేకాక ఎస్పరెంటో మూవ్‌మెంటు (అన్ని దేశాలలో ఒకే భాష)ను కూడా ఒక ఉద్యమంగా నడిపించారు.

1895లో 'దుకారో' ఉద్యమ కారులపై జరిగిన హింసను ప్రపంచవ్యాప్తిగా వెలికి తీసుకొని వచ్చాడు. దుకారోలో వారి ఆయుధములను కార్చివేసిన తరువాత వారు కెనడా దేశానికి శరణార్థులుగా వెళ్ళడానికి సహాయపడ్డాడు. 1904లో రష్యా జపాను యుద్ధములో ఆ యుద్ధమును ఖండించి, జపాన్‌లో ఉన్న బౌద్ధ గురువైన సోయాన్‌పా కు ఓ ఉత్తరం వ్రాశాడు.

టాల్‌స్టాయ్ తన 82వ సంవత్సరములో 1910లో మరణించాడు. ఆ స్టాపోము రైలు స్టేషన్‌లో న్యుమోనియాతో మరణించాడు. చలికాలంలో తన ఇంటిని వదిలాడు. తన ఆస్థిని కుటుంబమును వదలి భిక్షాటనకై బయలుదేరాలనే ఉద్దేశ్యంతో అడ్డువచ్చిన వన్నీ వదిలి వెళ్ళిన కొద్ది రోజులకే మరణించాడు. ఈ దారిని వెళ్ళాలని ఆయన కొన్ని దశాబ్ధాలుగా ప్రయత్నిస్తుండేవాడు. ఆయన భార్య పిల్లలు ఆయన జాగ్రత్తగా సేవలు చేస్తున్నారు. తన మరణాన్ని గురించి కొద్ది రోజులుగా ఆయన వ్రాస్తూనే ఉండి ఇల్లు వదిలివెళ్ళి ఇంటి స్టేషన్ వద్ద పడిపోయాడు. స్టేషన్ మాస్టరు వెంటనే టాల్‌స్టాయ్‌ని తన ఇంటికి తీసుకొని వెళ్ళి డాక్టరుతో మార్ఫియా ఇంజక్షన్ ఇప్పించారు.

ఆయన సమాధి కార్యక్రమము పోలీసులకు చాలా కష్టమయింది. వేలకొలది రైతులు – రైతు కూలీలు త్రోవ ప్రక్కన బారులు తీరారు.

# యేసుప్రభువు మా ఇంటికొచ్చారు 7

గుండాబత్తిని

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం

ప్రొ॥ జి.వి. సుబ్రమణ్యం లలిత కళాక్షేత్రం,
ఎం.ఎ. పిహెచ్.డి. పబ్లిక్ గార్డెన్స్,
వైస్ ఛాన్సలర్ హైదరాబాద్ – 5000 004 (ఎ.పి.)

లేఖ నం. పొశ్రీతెవివి/ఉ.కా./2004 తేది:10.6.2004

శ్రీ దేవదానము గారికి,

నమస్కారాలు,

వేదాలలో 'యేసుప్రభువు దర్శనము' పరిశోధ నాత్మక గ్రంధం అందింది. కృతజ్ఞతలు.

వేదవాఙ్మయంలో యేసుప్రభువు ప్రస్తావన గురించి పరిశోధనాత్మకంగా వివరించడం మీ లోతైన పరిశోధనకు నిదర్శనం. వేదాలు, ఉపనిషత్తులు ఆధారంగా బైబిలులోని అంశాలను తులనాత్మక పరిశీలన చేయడం ద్వారా ఈ రెండు గ్రంధాలపై మీకు గల అవగాహన, పరిశీలన దృష్టి తెలియజేస్తున్నది. ఆలోచనలు రేకెత్తించే విధంగా గ్రంధం పాఠకులకు అందించినందుకు అభినందనలు.

మీ

(జి.వి. సుబ్రమణ్యం)

శ్రీ గుండాబత్తిని దేవదానము
14/66, దుర్గానగర్
హెచ్.బి.కాలని
విశాఖపట్టణం –530 022

20. వేదసత్య ప్రచురణ స్పందన

వేదాలలో ఉన్న సత్యాన్ని బహిరంగపరిస్తే – ప్రజా స్పంధన ఎలాగుంటుందో చూద్దామని 14-11-1999వ తేది ఈనాడు జిల్లా ఎడిషన్‌లో –

"వేదాలు వలదన్న పూజలు" అనే పేరుతో నేనొక ప్రకటన ఇచ్చాను. అది చూచి ఆరుగురు వి.హెచ్.పి. సోదరులు నా మీద మతదూషణ కేసు పెట్టారు. 3టౌన్ పోలీసులు ఆరోజు రాత్రే నన్ను స్టేషన్‌కు తీసుకెళ్ళారు. అక్కడ వి.హెచ్.పి.వారిలో ఒకరైన నాగరాజుగారు నన్ను ప్రశ్నించారు.

ఆయనేమన్నారంటే – నిన్ను, నీ వాలకము చూస్తుంటే – నీవు వేదాలు చదివిన వాడవు కాదనియు, అంతటి తెలివితేటలు నీకు లేవనియు మాకు తెలుస్తుంది. ఎవరో ఇది వ్రాసి నీ పేరు పెట్టించారు. నీ వెనుక ఎవరున్నారో మాకు చెబితే నిన్ను వదిలేసి, వాళ్ళను పట్టుకుంటాము అన్నారు.

నేనేమన్నానంటే – నా వెనుక యేసుప్రభువు ఉన్నారండీ, ఆయనే నాచేత వేదాలు చదివింపజేశారు. ఇవన్నీ రాయించారు అన్నాను. అప్పుడు వారు యేసు ప్రభువును పట్టుకోకుండా నన్నే పట్టుకున్నారు. ఈ కేసు మూడు సంవత్సరాలు నడిచింది. చివరకు కోర్టు ఈ కేసును కొట్టివేసింది.

ఇంతకీ చెప్పరావడమేమంటే – వి.హెచ్.పి. పెద్దలు కూడా నేను వేదాలు చదువగలిగినవాడను కానని ఒప్పుకున్నారు.

కాబట్టి నా రచనలు ఎవరినైనా ప్రభావితం చేస్తుంటే – అది యేసుప్రభువు హస్తమేగాని, నా తెలివి తేటలు కావు. నేను పనిచేయాలని ఆయనను అడిగాను. ఆయన నాకు పని ఇచ్చారు. అంతకుమించి నా గురించి చెప్పుకోదగినది ఏమీ లేదు.

నేను 9వ తరగతి 4 సంవత్సరాలు చదివాను. 10 వ తరగతి 2 సంవత్సరాలు చదివాను. ఎస్.ఎస్.ఎల్.సి. చూచి కాపీ కొట్టి పాసయ్యాను. డిగ్రీలో 3 సంవత్సరాలలో ఒక సబ్జెక్ట్ కూడా పాస్ అవ్వలేదు. ఫస్ట్ ఇయర్ తెలుగు మాత్రమే పాస్ అయ్యాను. నేను ఎంత తెలివిగలవాడినో మీకిప్పుడు తెలిసింది కదా! ఈ నా బుక్స్ మీరు చదువుతుంటే – దేవుడు రాయించారో, దేవదానం వ్రాశాడో మీరే చెప్పాలి!

**21. ప్రభువు నాకు పునర్జన్మనిచ్చారు**

2007లో నాకు గుండెజబ్బు వచ్చినది. ఊపిరితిత్తుల నుండి రక్తము గుండెలోకి ప్రవేశించే ద్వారము

చెడిపోయింది. దానివలన ఊపిరి అందదు. 22-6-07 తేదీ వైజాగ్‌లో కార్డియాలజిస్టు కలిశాను. ఆయన పరీక్షలు చేసి, పైన చెప్పిన సమస్యను వివరించారు. ఆపరేషను చేయించుకోవాలి. 1,60,000 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆపరేషను చేయించుకోవడానికి డబ్బు లేదు. మందులతో ఎంతకాలము బ్రతకగలను? - అని డాక్టరును అడిగాను. ఒక సంవత్సరము బ్రతకగలవన్నారు. 13-9-2007లో నాకు హైదరాబాదు వెళ్ళవలసిన ధార్మిక పని తగిలింది. హైదరాబాదులో - ఉషా ముళ్ళపూడి కార్డియాక్ సెంటరుంది. అది కూడా చాలాఫేమస్ ఆసుపత్రి. రెండవ అభిప్రాయంగా అక్కడకు వెళ్ళి చూపించు కున్నాను. వారు మరలా అన్ని పరీక్షలు చేసి - వైజాగ్‌లో రిపోర్టు కన్నా ఇంకా ఎక్కువగా వాల్వ్ చెడిపోయింది. అసలు నీవు ఇంతవరకు బ్రతుకకూడదు. ఎలా బ్రతికావబ్బా! అని ఆశ్చర్యపోయారు. స్కాన్ తీసే డాక్టరుకు - నేను బ్రతికి ఉండడము ఆశ్చర్యము కలిగి, మరొక నలుగురు పెద్ద డాక్టర్లను పిలిచారు. అందరూ ఆశ్చర్యపోయారు. నేనెంత కాలము మందులతో బ్రతుకగలనని వారిని కూడా అడిగాను. దానికి వారు నీవు ఒక వారములో చనిపోతా వన్నారు. 25-9-07వ తేదీ వైజాకగ్‌లో కేర్ ఆసుపత్రిలో చూపించుకున్నాను. అక్కడ కూడా డా॥ పి.వి.సత్యనారాయణ గారు చూచి, రేపే జాయినవమన్నారు. డబ్బులేదు సార్! అన్నాను. మందులతో ఎంతకాలము బ్రతుకగలను? అని ఆయనను అడిగాను. ఈ క్షణము మొదలుకొని ఏ క్షణములోనైనా చనిపోతావన్నారు. నెలలు, రోజులు అన్ని అవకాశాలు అయిపోయినవి, నీ ఆయుష్షు ఇక నిముషాలలోకి వచ్చింది అన్నారు. 30-9-07 అర్ధరాత్రి - నాకు మరణ ఘడియలు రానేవచ్చాయి. గుండెల్లో ఏదో గందరగోళంగా ఉంది. శరీరం తిమ్మిరెక్కుతుంది. చల్లబడిపోతుంది. దేహమంతా వికారమైపోతుంది. మా ఇల్లు రెండంతస్తులు క్రింద నేను ఒక్కడ్నే ఉంటున్నాను. పైన కొడుకు, కోడలు ఉంటారు. ఈ రాత్రి నా ప్రాణముపోతే - తెల్లవారి పిల్లలు తలుపులు పగులగొట్టు కోవలసి వస్తుందని తలుపులకు బోల్టులు తీసివేశాను. గుండెలో జరుగుచున్న గందరగోళము వలన టాయిలెట్‌కు వెళ్ళవలసి వచ్చింది. వెళ్ళి క్షేమంగానే వచ్చాను. ఆ పరిస్థితి ఉన్నవారికి టాయిలెట్‌లోనే ప్రాణం పోతుంది, గాని నాకు పోలేదు. టాయిలెట్ నుండి వచ్చాక గుండె కొట్టుమిషను కొట్టుకుంటున్నట్లుగా టక్‌టక్‌మని చాలా స్పీడుగా కొట్టుకుంటుంది. పంపింగుకు రక్తము అందనందున ఆ విధంగా జరుగుతుంది. అలా గుండె కాసేపు కొట్టుకొని ఆగిపోతుంది. అంతటితో ప్రాణము పోయినట్లే. నా ఆత్మను తీసుకొనిపోవుటకు ఎవరైనా దేవదూతలు వచ్చారేమోనని గదంతా కలయజూశాను. ఏ దేవదూతలు లేరు. గుండె ఆగిపోబోతుందనే నిర్ధారణకు వచ్చాను. అప్పుడు దేవునితో ఒక మాటన్నాను - ప్రభువా! నేను ఈ రాత్రి చనిపోబోతున్నాను. అందుకు నాకు అభ్యంతరము లేదు. నువ్వు నాకు కొన్ని వాగ్ధానాలు చేశావు గదా! అవి నెరవేరకుండానే నేను చనిపోతే నీ మాట అబద్ధం అవుతుందేమో కదా! ఒకసారి ఆలోచించండి అన్నాను. ఆ మాట దేవుడితో అనగానే గుండె కుట్టుమిషనులా కొట్టుకోవడము ఆగిపోయి, మామూలైపోయింది. ఆ రాత్రి నా కూతురు, అల్లుడుకు ఫోన్‌చేస్తే వారు కూడా వచ్చారు. అందరం కలిసి అర్ధరాత్రిలో కేర్ ఆసుపత్రికి వెళ్ళాము. వారు ఇ.సి.జి. తీసి గుండె నార్మల్‌గానే ఉంది, ఉదయము డాక్టరును కలవండన్నారు. మరల ఈలోగా ఏదైనా తొందర కలిగితే - ఈ మాత్ర నాలుక క్రింద పెట్టుకోమని ఒక మాత్ర ఇచ్చిపంపారు. తెల్లవారినాక గతరాత్రి జరిగిన విషయం నా కూతురు, మా సంఘపెద్దలైన బ్రదర్ రవీంద్రనాద్ గారికి చెప్పాను. రవీంద్రనాథ్ గారు నాకు ఫోన్ చేసి - ఏమి చేయాలనుకుంటున్నారని అడిగారు. నేనేమన్నానంటే అయ్యా! నా దగ్గర లక్షా అరవైవేలు కాదు గదా! ఒక్క వెయ్యి రూపాయలు కూడా లేవు. నేనేమి డబ్బు దాచుకోలేదు. ఇప్పుడు ఇంత అప్పు ఇచ్చేవారు కూడా ఎవరూ లేరు. నేను 62 సం॥ల వయస్సులో దానధర్మాలు అడుక్కోలేను. కావున ప్రభువు దగ్గరకే వెళ్ళాలనే నిశ్చయించుకున్నాను అని చెప్తాను. అప్పుడు వారు - సరే పాస్టరుగారు అని చెప్పి ఫోన్ పెట్టేశారు. బ్రదర్ రవీంద్రనాథ్‌గారు నా సీరియస్ కండిషన్‌ను అమెరికాలో ఉన్న వారి ఐదుగురు మరదళ్ళ కుటుంబాలకు చెప్పగా

వారంతా కలిసి కొన్ని గంటల్లో లక్షా ఇరవై వేల రూపాయలు ఆన్‌లైన్ ద్వారా పంపారు. ఆయనే నన్ను కేర్ ఆసుపత్రిలో చేర్చారు. ఈ వార్త తెలిసి నన్ను అభిమానించేవారు చాలామంది, మా సంఘసభ్యులతో సహా చాలా ఆర్థిక సహాయం అందించారు. 10-10-07 వైజాగ్‌లోని కేర్ హాస్పిటల్‌లో నాకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయుటకు ఏర్పాట్లు జరిగాయి. ఆపరేషన్ బల్లమీద పడుకోబెట్టారు. మత్తు ఇచ్చే లోపల నేను చిన్న ప్రార్థన చేసుకున్నాను - "ప్రభువా! ఏ రోజుకైనా మరణించేదే కాబట్టి, ఈ బల్లమీద నా ఆత్మను నీ దగ్గరకు తీసుకో! మీరిచ్చిన వాగ్దానాలు నెరవేరకపోయినా ఫర్వాలేదు. మత్తు ఇచ్చే డాక్టరు ఎక్కువ డోస్ ఇవ్వడం ద్వారాగాని, ఆపరేషను చేసే డాక్టరు తప్పుచేసి గాని, నాకు నొప్పి, బాధ తెలియకుండా నన్ను నీ దగ్గరకు చేర్చుకో ప్రభువా! అన్నాను. కాని, ప్రభువు మహాకృపను బట్టి నాకు ఆపరేషను విజయవంతంగా జరిగింది. ప్రభువు నా ప్రార్థన విని నన్ను తీసుకోలేదు. ఇంకా బ్రతికించే ఉంచారు. ఈవిధంగా మరణమునకు ఆసన్నమైన నన్ను దేవుడు బ్రతికించి పునర్జన్మనిచ్చారు. నా గుండె ఆపరేషనుకు సంబంధించి - బ్రదర్ రవీంద్రనాథ్ గారి కుటుంబం మొదలుకొని ధనసహాయం చేసినవారిని, రక్తదానం చేసినవారిని, ప్రార్థన సహాయం చేసినవారిని, వ్యక్తిగత సహాయం చేసినవారిని, పలకరించినవారిని, పరామర్శించిన వారిని, దేవుడు బహుగా దీవించాలని ప్రార్థిస్తున్నాను.

---

## 3వ పేజి తరువాయిభాగం

- ఆయన దగ్గర దాచితే - మన హృదయము మనము కూర్చిన ధనముమీద ఉంచకుండా (మీ ధనమెక్కడ ఉండును అక్కడనే నీ హృదయముండును మత్తయి 5:21) దేవుని దగ్గర ఉంచితే మనలను శరీరకముగా ఆధ్యాత్మికము గా నెమ్మది శాంతి సమాధానాలతో ఉంచుతుంది.

యేసుప్రభువు మాటలు మన దగ్గర నుండి మన ధనమును తీసుకోవడానికి కాదు గాని మన ధనమును మనతోనే ఖర్చుచేయించి ఆవిధముగా ఆ ధనముతో వచ్చే దీవెనలను మన జీవితంలో ఫలింపజేస్తాడు.

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | - 40రూ. |
| 2. | జవ్వనత్వనేహు | - 30రూ. |
| 3. | ఆసెనతు | - 65రూ. |
| 4. | అపోస్తలుడు | - 60రూ. |
| 5. | బర్నబా | - 30రూ. |
| 6. | తిమోతి | - 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | - 80రూ. |
| 8. | గుంట నుండి మింటికి | - 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | - 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | - 65రూ. |
| 11. | తోటలో పనివాడు | - 20రూ. |
| 12. | గోత్రకర్త | - 50రూ. |
| 13. | నా కుటుంబము | - 25రూ. |
| 14. | నా దూత | - 50రూ. |
| 15. | నా కుమారి | - 60రూ. |
| 16. | నా స్నేహితుడు | - 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్థ ప్రవక్త | - 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | - 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | - 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | - 65రూ. |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | - 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | - 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | - 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | - 75రూ. |
| 25. | జీవనమంతయు | - 40రూ. |

+ + +

26. విశ్వాసము - విజయము

**కొడవటికంటి రచనలు మొత్తం ఇప్పటికి ఇరవై ఆరు.**

ఆయన వారి వైపుచూసి ఆ బీద విధవరాలిని వారికి చూపుతూ "మీతో నిజం చెబుతున్నాను. వారందరికంటే ఈ బీద విధవరాలు ఎక్కువ వేసింది. ఎలాగంటే వారంతా తమ కలిమిలో నుండి కానుక వేశారు. కాని ఈమె తన లేమిలో నుండి తనకున్నదంతా తన బ్రతుకు దెరువునంతా చందా వేసింది" అన్నాడు.

యేసు శిష్యులు భారమైన హృదయాలతో ఉన్నారు. యేసుప్రభువు యూదా పెద్దలకు, పరిసయ్యులకు శాస్త్రులకు రానున్న కీడును గురించి చెప్పాడు. పైగా వారిని కఠినమైన పదజాలంతో హెచ్చరించాడు. ప్రభువు మాటలకు వారి వదనాలు భయాందోళనలకు గురయ్యాయి. పరిసయ్యులు, శాస్త్రులు యేసును అంత తేలికగా వదిలిపెట్టరు. యేసును ఏ క్షణమైనా ఎదుర్కుంటారనే భయము ఉంది.

యేసు తన శిష్యులతో బయలుదేరి బేతనియకు వస్తున్నాడు. క్రీ.పూ.580లో రాజైన నెబుకద్నెజరు సొలోమోను దేవాలయాన్ని కాల్చి పడగొట్టాడు. క్రీ.పూ. 444నుండి రాజైన కోరెషు అనుమతితో బబులోను నుండి జెరుబ్బాబెలు - ఎజ్రా, నెహెమ్యా మూడు దఫాలుగా యెరూషలేము నకు వచ్చి దేవాలయాన్ని కట్టి చుట్టూ గోడను కట్టారు.

యేసుప్రభువు ఈలోకానికి రాకముందు మహాహేరోదు క్రీ.పూ.13వ సంవత్సరంలో యూదుల మెప్పుకోసం సొలోమోను మహారాజు కట్టిన దేవాలయమును పోలిన దేవాలయాన్ని అదే స్థానములో కట్టించ పూనుకున్నాడు. చాలా ఖరీదైన రాళ్ళతో పాలరాళ్ళతో కట్టించాడు. బబులోను తలమండులో హేరోదు దేవాలయమును చూడనివాడు ప్రపంచంలో ఒక అందమైన కట్టుబడిని చూడనట్లే అని వ్రాయబడింది. దేవాలయ ప్రాంగణమంతా కలసి ఇరవై ఎకరాల విస్తీర్ణము కలిగివుంది. ఒక కోటకు ఉండే భద్రత దానికి కల్పించబడింది. ఎత్తైన కొండమీదనుండి చూస్తే మంచుతో కప్పబడిన పర్వతమంత తెల్లగా మెరుస్తుంది.

ఈ సంఘటన మంగళవారం జరిగింది. ఇదే ఆఖరుగా ప్రభువు యెరూషలేము దేవాలయమును దర్శించినది.

బంగారు ద్వారమునుండి కెద్రోను వైపుగా నడుస్తున్నారు. హేరోదు దేవాలయపు పునాది రాళ్ళను శిష్యులు చూస్తున్నారు. వాటిలో కొన్ని రాళ్ళు అరవై అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పు కలిగివున్నాయి.

"బోధకుడా! ఈ రాళ్ళు చూడండి, ఇటువంటి పెద్దరాళ్ళు ఏ విధంగా నాశనము అవుతాయి?" అని శిష్యులు అడిగారు.

"ఒక కాలము వస్తుంది. అప్పుడు ఈ రాళ్ళలో ఏది కూడా ఒకదానిమీద ఒకటి నిలిచివుండవు" అన్నాడు ప్రభువు.

ఈ మాటలు ఎవరైనా ప్రభువు శత్రువులు వింటారేమోనని శిష్యులు ఆ విషయం అంతటితో ఆపి నడవడం ప్రారంభించారు. ఒలీవల తోటనుండి అంజూరపు చెట్లవైపు ఉండే నిలువైన బాటపై నడుస్తున్నారు.

యెరూషలేము దేవాలయము కనబడుతుంది. ఓ బండ మీద ప్రభువు కూర్చున్నాడు.

ప్రభువు ప్రక్కన ఉన్న శిష్యులు తన్మయత్వముతో దేవాలయమును చూస్తున్నారు. అయితే ప్రభువు ముఖంలో విచారఛాయలు అలుము కున్నాయి. అది గమనించిన శిష్యులు ప్రభువువైపు చూచారు. పేతురు యాకోబు, యోహాను, అంద్రెయ "ఇదంతా ఎప్పుడు జరుగుతుంది? అవన్ని నెరవేరేముందు ఏ సూచన కలుగుతుంది?" అని అడిగారు.

యేసుప్రభువు వారిని చూస్తూ "మిమ్ములను ఎవరు తప్పుదారి పట్టించకుండా చూసుకోండి. కొందరు నా పేరుమీద వచ్చి మిమ్మల్ని మోసం చేయచూస్తారు. మీరు యుద్ధములను గూర్చి వింటారు. అప్పుడు కంగారు పడకండి. అవి తప్పక జరగాలి గాని అంతం అప్పుడే రాదు. రాజ్యం మీదకు రాజ్యాలు లేస్తాయి. భూకంపాలు

కలుగుతాయి. కరువులు వస్తాయి. ఇవన్ని ప్రసవవేదనల్లాంటివి.

మీరు జాగ్రత్తగా ఉండండి. సభలలోనికి తీసుకొని వెళ్తారు. నాకోసం మీరు ప్రాంతీయాధికారుల ముందు, రాజుల ముందు వారికి సాక్ష్యులుగా నిలబడతారు. అంతమునకు ముందుగా సువార్త సర్వ ప్రపంచానికి వినిపించబడుతుంది. ముందుగా బెంబేలు పడిపోవద్దు. ఆ సమయములో మీరు ఏమి మాట్లాడాలో ఆ మాటలు మాకివ్వబడినాయి. ఎందుకంటే అప్పుడు మాట్లాడేది మీరు కాదు పరిశుద్ధాత్ముడే!

నా నామము నిమిత్తము మీరు అందరిచేత ద్వేషింపబడుతారు. అంతము వరకు సహించిన వాడే రక్షించబడుతాడు.

నాశనకరమైన హేయవస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట మీరు చూచినప్పుడు చదువువాడు గ్రహించునుగాక! యూదుయలో ఉండువారు కొండలకు పారిపోవలెను. అయ్యో! ఆ దినము గర్భిణులకు, పాలిచ్చువారికి శ్రమ. అది చలికాలము సంభవించకుండా ప్రార్ధించండి. అవి శ్రమగల దినములు. దేవుడు సృజించిన సృష్టి ఆదినుండి ఇంతవరకు అట్టి శ్రమ కలుగలేదు. ప్రభువు ఆ దిములు తక్కువ చేయనియెడల ఏ శరీరియు తప్పించుకొనక పోవును.

ఆ దినములలో ఆ శ్రమ తీరిన తర్వాత చీకటి సూర్యుని కమ్మును. చంద్రుడు తన కాంతిని ఇవ్వడు. ఆకాశము నుండి నక్షత్రములు రాలును. ఆకాశమందలి శక్తులు కదిలించబడును. అప్పుడు మనుష్యకుమారుడు మహాప్రభావముతోను, మహిమతోను మేఘాసనుడై వచ్చుట చూచెదరు.

అప్పుడాయన తన దేవదూతలను పంపి నలుదిక్కులకు, భూమి కావలనుంచి ఆకాశం కొనలవరకు తాను ఎన్నుకొనినవారిని సమకూర్చు తాడు. అంజూరపు చెట్టును చూసి ఉదాహరణ నేర్చుకొనండి. దాని కొమ్మలు లేతగా తయారయై చిగురుపెట్టినప్పుడు వసంతకాలం దగ్గర పడిందని మీకు తెలుసు. అలానే ఈ సంగతులు జరగడం మీరు చూసినప్పుడు ఆయన మీ సమీపంలోనే తలుపు దగ్గరే ఉన్నాడని తెలుసుకోండి. మీతో ఖచ్చితంగా అంటున్నాను. ఇవన్ని జరిగేవరకు ఈ జాతి నశించదు. ఆకాశం భూమి నశిస్తాయిగాని నా మాటలు ఎన్నటికిని గతించవు.

అయితే ఆ రోజు ఆ గంట ఎప్పుడో ఏ మనిషికి తెలియదు. పరలోకంలోని దేవదూతలకు తెలియదు. కుమారునికి కూడ తెలియదు. తండ్రికి మాత్రమే తెలుసు. మెళకువగా ఉండండి. ప్రార్ధన చేస్తూ ఉండండి. ఎందుకంటే ఆకాలమెప్పుడు వస్తుందో మీకు తెలియదు" అని చెప్పాడు.

యేసుప్రభువు తన శిష్యులతో నాశనకరమైన హేయవస్తువు నిలువరాని స్థలమందు నిలుచుట మీరు చూచునప్పుడు చదువువాడు గ్రహించునుగాక. యూదయలో ఉండువారు కొండలకు పారిపోదురు అన్నాడు.

తర్వాత 35 సంవత్సరాలకే రోమా సైన్యము యూదయ యెరూషలేమును ముట్టడి వేసింది. అయితే నోవాహు కాలములో నోవహు కుటుంబమును దేవుడు ఈ భూమిమీద వారు శ్రమలలో పడకుండ చేయబడిన ఓడలో ఉంచినట్లుగా ఈ రోమా సైన్యము యెరూషలేము రాకముందే యేసులో విశ్వాసులందరిని దేవుడు బయటకు తీసుకెళ్ళాడు. అపోస్థలుల కార్యములు ఎనిమిదవ అధ్యాయము - ఆ కాలమందు యెరూషలేము సంఘమునకు గొప్ప హింస కలిగినందున అపోస్థలులు తప్ప అందరూ యూదయ సమరయ దేశములకు చెదిరిపోయిరి.

సార్వత్రికముగా ఈ హింస మొదలై క్రీస్తు శకము 57లో రోమా పట్టణముల నీరో చక్రవర్తితో మొదలై పేతురు - పౌలు హత సాక్ష్యులై ఈ హింస పది సంవత్సరములు సాగి బ్రిటన్‌లో మొదటి హతసాక్షి పరి.ఆల్‌బాన్‌లు హత్యతో ముగిసింది. 303లో కాన్‌స్టంట్ అనే చక్రవర్తి క్రైస్తవ మతము తీసుకొని హింసను ఆపారు. కాని క్రైస్తవ మతము రోమా క్యాథలిక్కుల చేతిలోకి పోయి విగ్రహారాధన ప్రారంభమైంది. వీరే యదార్ధవంతులైన యేసు శిష్యులకు హింస కలుగజేశారు. అలా సాగిన హింస 1798లో నెపోలియన్ చక్రవర్తి వెలుగులోకి వచ్చేంత వరకు సాగింది.

# పాకిస్తాన్ బాలికపై దైవదూషణ కేసు కొట్టివేత

**నవంబర్ 20, పాకిస్తాన్ :** 14 సంవత్సరాల రిమ్షామసి అనే అమ్మాయిపై ఆమె పొరుగింటి స్త్రీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గత సంవత్సరం ఆగష్టులో ఇస్లామాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

వివరాలు పరిశీలిస్తే రిమ్షామసి ఖురాన్‌లోని కొన్ని పేజీలను తగులబెట్టిందని అది దైవదూషణ శిక్ష క్రిందకు వస్తుందని తెలిసింది. రిమ్షాకు వ్యతిరేకంగా స్థానిక మహిళ మరియు హఫీజ్ మహ్మద్ ఖలీద్ ఛిస్తి అనే ముల్లా ప్రణాళిక రూపొందించినట్లు తెలియవచ్చింది. ఛిస్తి ఖురాన్‌లోని పేజీలు తగులబెట్టి వాటిని ఆధారాలుగా ఉపయోగించడానికి రిమ్షా ఇంటి దగ్గర చెత్తబుట్టలో పడవేసినట్లు దర్యాప్తులో తేలింది.

రిమ్షా ఇంటివద్ద అరెస్ట్ సమయంలో నేరపూరిత వాతావరణం ఏది లేదని రిమ్షాకు అరెస్ట్ చేసిన పోలీస్ అధికారి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఇస్లామాబాద్ హైకోర్టు రిమ్షాపై కేసును కొట్టివేసింది. అయినప్పటికి బాలికకు ఆమె కుటుంబానికి రక్షణ చాలా అవసరమున్నది. వారు ఇప్పటికే అజ్ఞాతంలోనికి వెళ్ళిపోయినట్లు తెలియవచ్చింది. రిమ్షా తరపున వాదించిన లాయర్లు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలియవచ్చింది.

రిమ్షా కుటుంబం వారు నివసించే స్థలానికి మరలా వెళ్ళలేరు. ఆ ఊరికి కూడా వెళ్ళలేరని మానవ హక్కుల కార్యకర్త తాహిర్ అబ్దుల్లా అన్నారు. ఎవరైనా బాలిక కోసం పొంచి వుండే ప్రమాదం ఉందని అన్నారు.

పాకిస్తాన్‌లోని దైవదూషణ చట్టాన్ని ఉపయోగించి అమాయకులను శిక్షిస్తున్నట్లు అంతర్జాతీయ మత స్వాతంత్ర్య సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం 16మంది చంపబడటానికి సిద్ధంగా ఉన్నారని, మరొక 20 మంది యావజ్జీవ ఖైదు అనుభవిస్తున్నట్లు తెలియవచ్చింది.

సేకరణ : బిబిసి, ది గార్డియన్, అంతర్జాతీయ మత స్వాతంత్ర్యము మీద ఉన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల సంస్థ సౌజన్యంతో.

# సోమాలియాలో రాజ్యమేలుతున్న కరువు

**సోమాలియాలోని** కొన్ని ప్రాంతాలను ఐక్యరాజ్యసమితి కరువు ప్రాంతాలుగా గుర్తించినది. కాని సోమాలియా తిరుగుబాటు దారులు కరువులేదని చెబుతున్నారు. పోషకాహార లోపంతో బక్కచిక్కిన పిల్లలు దక్షిణ సోమలింగం నుంచి మేఘదేషుకు వలస వెళ్ళుచున్నారు. ఈ ప్రాంతములో 10 మిలియన్‌ల ప్రజలు తీవ్ర కరువు పరిస్థితులను చవిచూస్తున్నారు. వేలమంది ప్రజలు ఇప్పటికే ఆకలి చావులకు గురైనారు. శరణార్ధి శిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంకా పెద్ద మొత్తంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతారని ఊహిస్తున్నారు. మీరి కొరకు దయచేసి ప్రార్ధించండి. సహాయం చేయండి. మీ విరాళాలను **www.unhcr.org/emergency/somalia/global-landing.html** కు పంపించవచ్చును.

సేకరణ : 'దీవెన' పత్రిక నుంచి...